



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 255 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 22 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 255 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 22 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

- జూన్ 21న వరల్డ్ యోగా డే
- విశాఖ ఆర్కే బీచ్ లో 5 లక్షల మందితో కార్యక్రమం
- హాజరవుతున్న ప్రధాని మోదీ
- యోగాంధ్ర వెబ్ సైట్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో వివరాలు 2లో..

## భయపెట్టి పాలించాలనుకుంటున్నారు... మద్యం కుంభకోణం జరగలేదు

- ఏపీలో అరాచక పాలన సాగుతోందన్న ఎంపీ మిథున్ రెడ్డి
- ఇంటింటికీ రేషన్ వాహనాల రద్దు సరికాదని వ్యాఖ్య
- సంక్షేమ పథకాలు ఆపారని ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలనపై వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి పరిపాలించాలనుకోవడం వివరాలు 2లో..



# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్... 28 మంది మావోయిస్టుల హతం

- నారాయణపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్
- మావో అగ్రనేత ఘనంబాల కేశవరావు మృతి చెందినట్టు సమాచారం
- ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు

ఛత్తీస్ గఢ్ అడవులు మరోసారి తుపాకుల గర్జనతో దద్దరిల్లాయి. నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఏకంగా 28 మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నట్టు సమాచారం. మరికొందరు మావోలు గాయపడినట్టు సమాచారం. మాఢ్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతాబలగాలు ఈ ఆపరేషన్ చేపట్టాయి. బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు ఆపరేషన్ లో పాల్గొన్నాయి. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి.

## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి



బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా "నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ వివరాలు 2లో..

## ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనిత

- జూన్ 21న విశాఖకు ప్రధాని మోదీ
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొననున్న ప్రధాని
- సాగర తీరంలో ఏర్పాట్లపై హెూంమంత్రి అనిత సమీక్ష
- అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్ల పరిశీలన
- సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం



పెన్ పవర్ డెస్క్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవా వివరాలు 2లో..

## కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా...

ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు



- ఏపీకి ఐదు కుంకీ ఏనుగులను అందించిన కర్ణాటక ప్రభుత్వం
- కర్ణాటక విధానసౌధలో ఏనుగులను స్వీకరించిన పవన్ కల్యాణ్
- రాజకీయాలకు అతీతంగా సాయం చేసిన కర్ణాటకకు కృతజ్ఞతలు తెలిపిన పవన్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో పంట పొలాలు, జనావా సాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, కర్ణాటక ప్రభుత్వం అందించిన వివరాలు 2లో..

## యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం

- మొబైల్ ఆర్థిక మోసాల కట్టడికి కేంద్రం చర్యలు
- 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) ఆవిష్కరణ
- ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి సంస్థలకు డిఐపి హెచ్చరికలు
- అనుమానిత నంబర్లకు రిస్క్ ఆధారిత వర్గీకరణ




పెన్ పవర్ డెస్క్: దేశంలో మొబైల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. టెలికాం శాఖ (డాట్) బుధవారం 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) అనే నూతన వ్యవస్థను భాగస్వామ్య పక్షాలతో పంచుకోనున్నట్లు ప్రకటించింది. ఈ విశ్లేషణాత్మక సాధనం, సైబర్ మోసాల నివారణలో ఆర్థిక వివరాలు 2లో..

## బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా


- టీడీపీ కార్యకర్తలే పార్టీకి బలమన్న మంత్రి లోకేశ్
- మృతిచెందిన నేత బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని హామీ
- ఉండవల్లి నివాసంలో బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులతో లోకేశ్ భేటీ
- హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి
- ఆర్థిక సాయంతో పాటు, ఇంటి తాకట్టు విడిపిస్తానని లోకేశ్ హామీ



వివరాలు 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో సినీ థియేటర్ల మూసివేత నిర్ణయం వాయిదా

- జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత నిర్ణయం వాయిదా
- ఫిలిం ఛాంబర్‌లో పంపిణీదారులు, నిర్మాతలతో కీలక చర్చలు



- సమ్మె వద్దని, చర్చలతోనే పరిష్కారమని మెజారిటీ సభ్యుల అభిప్రాయం
- గతంలో బంద్‌లు, నిలిపివేతలతో ఫలితం లేదన్న వాదన
- సినిమాలు నడుపుతూనే సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయం
- పైరసీ, ఓటీటీ దెబ్బకు తగ్గిన ప్రేక్షకులు, వరుస సినిమాల విడుదల నేపథ్యంలో ఈ నిర్ణయం

వివరాలు 2లో..

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన వైఎస్ షర్మిల
- కార్మికులను తొలగిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- కేంద్రం కుట్రపూరితంగా ప్లాంట్‌ను నష్టాల్లోకి నెడుతోందని ఆరోపణ
- రూ.11 వేల కోట్ల సాయం పేరుతో మోసం జరిగిందని విమర్శ
- రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీరుపై తీవ్ర అసంతృప్తి
- అదానీ కోసమే స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజం



పెన్ పవర్ డెస్క్:విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వివరాలు 2లో..

# ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే... కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన



- ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో భీకర ఎదురుకాల్పులు
- మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి
- మొత్తం 27 మంది మావోయిస్టులు హతం
- కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు
- నక్సలిజం నిర్మూలనలో మైలురాయి: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- 2026 మార్చి కల్లా నక్సలిజం నిర్మూలన లక్ష్యం: కేంద్రం

పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ కీలక పరిణామంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు, వారిలో బసవరాజు కూడా ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారని ఆయన తెలిపారు. బసవరాజు తలపై రూ.1.5 కోట్ల భారీ రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఉన్నాడని ఉదయం నుంచి ఇప్పటివరకు అనే కథనాలు వచ్చినప్పటికీ, అమిత్ షా చేసిన తాజా ప్రకటనతో ఆయన మృతి విషయం నిర్ధారణ అయింది.

**నక్సలిజం నిర్మూలనలో కీలక విజయం: అమిత్ షా**

ఈ ఘటనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందిస్తూ, వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వాయిస్ ఛేంజ్. అవుతుందా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాత్రం ఈసారి ఖచ్చితంగా అధికారంలోకి రావడం ఖాయమని గట్టిగా నమ్ముతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతతో తమను మరోసారి అధికారంలోకి ప్రజలు తెచ్చుకుంటారని విశ్వసిస్తున్నారు. జగన్ లో మాత్రం ఫుల్లు కాన్ఫిడెన్స్ కనపడుతున్నప్పటికీ నేతల్లో మాత్రం అది కనిపించడం లేదు. నలభై శాతం ఓట్లు వచ్చి పదకొండు స్థానాలు రావడంపై వైసీపీ నేతలు నేటికీ అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేసినా పార్టీ ఇంత దారుణమైన ఓటమికి గల కారణాలను నేతలు తమ కిందిస్థాయి నేతలతో మాట్లాడుతూ తెలుసుకుంటున్నారు. వైసీపీ పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పటికీ ఇంత దారుణమైన ఓటమికి గల కారణాలపై నేతలు ఒక క్లారిటీకి వచ్చినట్లు కనపడుతుంది.

**నేతల నుంచి సూచనలు వస్తున్నా...**

అందుకే వైసీపీలో నేతల వాయిస్ ఛేంజ్ అవుతుంది. జగన్ తన పద్ధతి మార్చుకోవాలంటూ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి లాంటివాళ్లు వ్యాఖ్యానించారు. అదే సమయంలో గుడివాడ అమర్నాధ్ లాంటి నమ్మకమైన నేతలు కూడా వాలంటీర్లను దగ్గరకు తీసుకుని తాము ఓటమి పాలయ్యామని అనేశారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లాంటి వాళ్లు అయితే జగన్ మెతక వైఖరి వల్లనే ఓడిపోయమాని బహిరంగంగానే చెబుతున్నారు. ఇలా ఎవరికి వాళ్లు ఓటమికి గల కారణాలను ఏడాది కాలం నుంచి విశ్లేషించుకుంటూ వస్తున్నారు. జగన్ తీరు మార్చుకోవాలని కూడా కొందరు సూచిస్తున్నారు.

**అందువల్లనే ఓడామంటూ...**

అయితే బీజేపీతో పొత్తు పెట్టుకోక పోవడం వల్లనే ఓడిపోయామని బాధపడే వారు కూడా వైసీపీ నేతల్లో ఎక్కువ మంది ఉన్నారు. బీజేపీ వల్లనే ఏపీలో కూటమి ఇన్ని సీట్లు గెలిచిందన్న నమ్మకంతో ఉన్న వైసీపీ నేతలు వచ్చే ఎన్నికల్లోనైనా బీజేపీతో పొత్తుకు జగన్ ప్రయత్నించాలని సలహాలు ఇస్తున్నారు. ఇటీవల కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కూడా ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోకపోవడం వల్లనే ఇంత దారుణమైన ఓటమిని చవి చూశామని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లోనైనా కమలంతో దోస్తీకి దిగాలంటూ తాను జగన్ కు సూచిస్తానని కూడా నల్లపురెడ్డి అనడం చర్చకు మరింత దారి తీసింది.

**అన్ని బిల్లులకు మద్దతిచ్చి...**

కానీ జగన్ ఇప్పటి వరకూ బీజేపీతో నేరుగా పొత్తు పెట్టుకోలేదు. 2014లోనే వైసీపీని బీజేపీ పొత్తుకు ఆహ్వానించింది. అయితే కొన్ని వర్గాలు తమకు దూరమవుతాయని భావించిన జగన్ బీజేపీతో ప్రత్యక్ష పొత్తుకు దిగలేదు. అప్పటి నుంచి బీజేపీతో పరోక్షంగా సత్సంబంధాలు నెరుపుతున్నప్పటికీ, నేరుగా ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని బిల్లులకు వైసీపీ మద్దతిస్తూనే వస్తుంది. అంటే బీజేపీకి బి టీంగానే వైసీపీ వ్యవహరిస్తుంది. కానీ నేరుగా పొత్తు పెట్టుకునేందుకు జగన్ అంగీకరించలేదు. ఈసారి కూడా అదే రకంగా జగన్ వెళతారని కొందరు చెబుతుండగా, మరికొందరు మాత్రం కమలంతో కలసి వెళితేనే సక్సెస్ అవుతామని అంటున్నారు. మరి ఇప్పుడు బీజేపీ టీడీపీ, జనసేనతో పొత్తులో ఉంది. ఆ రెండు పార్టీలను కాదని వైసీపీ వెంట బీజేపీ ఎందుకు నడుస్తుందన్న ప్రశ్నకు మాత్రం వైసీపీ నేతల మధ్య సమాధానం లేదు.

## కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా...

- మొదటి పేజి తరువాయి

ఐదు కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా స్వీకరించారు. ఈ ఏనుగుల సంరక్షణ బాధ్యతను తానే చూసుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

కర్ణాటక విధానసౌధలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖాండ్రే సమక్షంలో ఈ ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “కుంకీ ఏనుగులను అత్యంత జాగ్రత్తగా చూసుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి గారికి, అటవీ శాఖ మంత్రి గారికి మాట ఇస్తున్నాను. వాటి సంరక్షణను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను” అని హామీ ఇచ్చారు.గత రెండు దశాబ్దాలుగా జనావాసాల్లోకి అడవి ఏనుగులు చొరబడటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఆస్తులు ధ్వంసమయ్యాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. “ఈ రోజు మనకు అందిన ఈ కుంకీ ఏనుగుల వల్ల భవిష్యత్తులో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతాం, ఆస్తి నష్టాన్ని కూడా నివారించగలుగుతాం” అని ఆయన తెలిపారు.అంతేకాకుండా, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, అటవీ సంపద పరిరక్షణ వంటి పలు కీలక అంశాల్లో ఇరు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పవన్ వెల్లడించారు. “రెండు రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనే ముఖ్యమైన అంశంలో సహకరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం. వారు కేవలం ఏనుగులనే కాదు, ఆంధ్ర ప్రజల కోసం వారి హృదయాన్నే తెరిచారు” అంటూ కర్ణాటక ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, కుంకీ ఏనుగులకు సంబంధించిన ధృవపత్రాలను, సంరక్షణ వివరాల డాక్యుమెంట్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పవన్ కు అందజేశారు. ఈ కుంకీల రాకతో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభించనుంది.

### తెలుగు రాష్ట్రాల్లో సినీ థియేటర్ల

## మూసివేత నిర్ణయం వాయిదా

**పెన్ పవర్ డెస్క్:** జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయమై మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఉదయం నుంచి నిర్మాతలు, పంపిణీదారులతో జరిగిన వేర్వేరు సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. థియేటర్లను నడుపుతూనే ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది.

వివరాల్లోకి వెళితే, ఉదయం 11 గంటలకు తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి సుమారు 40 మంది డిస్ట్రిబ్యూటర్లు హాజరైనట్లు సమాచారం. అనంతరం, సాయంత్రం 4 గంటలకు తెలుగు నిర్మాతలతో ఛాంబర్ పెద్దలు చర్చలు జరిపారు. ఈ రెండు సమావేశాల్లోనూ థియేటర్ల మూసివేత ప్రతిపాదనపై వాడివేడిగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలలో అత్యధిక శాతం మంది సభ్యులు థియేటర్ల సమ్మెకు సుముఖత చూపలేదని, ప్రదర్శనలు కొనసాగిస్తూనే సమస్యలను పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలో క్యూబ్ సమస్యలపై కొన్ని రోజుల పాటు థియేటర్లు మూసివేయడం, అలాగే నటీనటుల పారితోషికాల విషయంలో కొన్ని రోజుల పాటు షూటింగులు నిలిపివేయడం వంటివి జరిగాయని, అయితే ఆ రెండు సందర్భాల్లోనూ ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాలేదని పలువురు సభ్యులు గుర్తుచేశారు. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి థియేటర్లు మూతపడకుండా, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని వారు సూచించారు.ప్రస్తుతం పైరసీ, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు, ఓటీటీ వేదికల ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం గణనీయంగా తగ్గిపోయిందని డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు మే 30 నుంచి పలు సినిమాలు వరుసగా విడుదల కానున్నాయని, ఇలాంటి కీలక సమయంలో థియేటర్లు మూసివేస్తే పరిశ్రమకు మరింత నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి, థియేటర్ల మూసివేత కార్యక్రమాన్ని పునరాలోచించుకుని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి సహకరించే విధంగా తోడ్పడాలని ఎగ్జిబిటర్లకు వారు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో జూన్ 1 నుంచి జరగాల్సిన థియేటర్ల బంద్ ప్రస్తుతానికి ఆగిపోయినట్లేనని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తదుపరి చర్చల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు పడనున్నాయి.

# బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా

**పెన్ పవర్ డెస్క్:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, వారి సంక్షేమానికి తాను పెద్దన్నలా అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే కార్యకర్తల బాగోగులు చూడటం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలానికి చెందిన దివంగత టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసానికి పిలిపించి పరామర్శించారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**కుటుంబ సభ్యుల ఆవేదన, మంత్రి హామీ**

మంత్రి లోకేశ్ ను కలిసిన వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, ఆయన సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డి తమ గోడును వెళ్లబోసుకున్నారు. బాలకోటిరెడ్డి హత్య జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను వారు మంత్రికి వివరించారు. హత్య కేసులో నిందితులు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు విచారణను వేగవంతం చేసి, దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని వారు లోకేశ్ ను కోరారు. తాము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఉపాధి హామీ, గృహ నిర్మాణ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, నివాసం ఉంటున్న ఇల్లు కూడా తాకట్టులో ఉందని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నారా లోకేశ్, వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల విడుదలకు కృషి చేయడంతో పాటు, పార్టీ తరపున ఇంటి తాకట్టును విడిపిస్తానని మాట ఇచ్చారు. హత్య కేసు నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. “వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో దాడులను ఎదుర్కొని నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్య వంటివారే మనకు స్ఫూర్తి. మీ కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా నేను బాధ్యత తీసుకుంటాను” అని వారికి ధైర్యం చెప్పారు. మంత్రి లోకేశ్ తమకు అండగా నిలవడం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

**బాలకోటిరెడ్డి సేవలు, హత్యోదంతం**

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి సుమారు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండదండలతో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు ఇంట్లో నిద్రిస్తున్న బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపినట్లు ఆరోపణలున్నాయి. ఈ హత్యకు ఆరు నెలల ముందు కూడా ఆయనపై కత్తులతో దాడికి విఫలయత్నం జరిగింది. తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు గతంలో తెలిపారు.

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

**యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే**

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం.

**ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం**

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం**

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారు... అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

### ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...

## కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన

- మొదటి పేజి తరువాయి

“నక్సలిజం నిర్మూలన దిశగా సాగుతున్న పోరాటంలో ఇదొక మైలురాయి లాంటి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా భావించే నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు” అని పేర్కొన్నారు.గత మూడు దశాబ్దాలుగా నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో, పార్టీ ప్రధాన కార్యదర్శి స్థాయి నేత మరణించడం ఇదే మొదటిసారని అమిత్ షా తెలిపారు. భద్రతా దళాల సాహసోపేత చర్యలను ఆయన అభినందించారు

. “ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కలిపి 54 మంది నక్సలైట్లు అరెస్టు కాగా, 84 మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది” అని అమిత్ షా తన ఎక్స్ పోస్టులో వివరించారు.

### భయపెట్టి పాలించాలనుకుంటున్నారు...

## మద్యం కుంభకోణం జరగలేదు

- మొదటి పేజి తరువాయి

అవివేకమని ఆయన మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ తీరును తప్పుబడుతూ మిథున్ రెడ్డి పలు కీలక ఆరోపణలు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, ప్రజల దృష్టిని మరల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే వాహనాలను రద్దు చేయడం సరైన చర్య కాదని హితవు పలికారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి మద్యం కుంభకోణం జరగలేదని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కట్టుకథలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, మద్యం కుంభకోణం జరిగిందంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ప్రచారమేనని కొట్టిపారేశారు. అనంతపురం జిల్లాలో గ్రామీణాభివృద్ధికి సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు అందే విదేశీ నిధులను నిలిపివేయడం దుర్మార్గమైన చర్య అని మిథున్ రెడ్డి అన్నారు. దీనివల్ల ఎంతోమంది పేదలకు అందే సాయం ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు లైనింగ్ పనుల విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన సూచించారు. ఈ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తగవని అభిప్రాయపడ్డారు.

## యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం

- మొదటి పేజి తరువాయి

సంస్థలకు ముందుగానే కీలక సమాచారాన్ని అందించి అప్రమత్తం చేస్తుంది. డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ లో భాగంగా అభివృద్ధి చేసిన ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ, ఏదైనా మొబైల్ నంబర్‌కు డిజిటల్ పద్ధతిలో డబ్బు పంపేటప్పుడు ఆ నంబర్‌తో ముడిపడి ఉన్న ఆర్థిక మోసాల ప్రమాదాన్ని తెలియజేస్తుంది. దీనివల్ల సైబర్ రక్షణ మరింత పటిష్టమవడంతో పాటు, ధృవీకరణ ప్రక్రియలు మెరుగుపడతాయని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక మొబైల్ నంబర్ ఆర్థిక మోసాలకు పాల్పడే అవకాశం ఎంత ఉందనేదాని ఆధారంగా దానికి ‘మధ్యస్థం’, ‘అధికం’ లేదా ‘అత్యంత అధికం’ అనే రిస్క్ కేటగిరీలను ఈ ఎఫ్ఆర్ఐ నిర్ధారిస్తుంది.

దేశవ్యాప్తంగా 90 శాతానికి పైగా యూపీఐ లావాదేవీలు నిర్వహిస్తున్న ఫోన్‌పే, పేటీఎం, గూగుల్ పే వంటి ప్రముఖ యూపీఐ వేదికలు ఇప్పటికే ఈ డీఐపీ హెచ్చరికలను తమ వ్యవస్థలలో అనుసంధానించుకునే ప్రక్రియను ప్రారంభించాయి. ఒక ప్రముఖ యూపీఐ సంస్థ, అనుమానిత లావాదేవీల విషయంలో కొంత జాప్యం చేస్తూ, వినియోగదారులకు హెచ్చరికలు పంపి, వారి అనుమతి తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇతర బ్యాంకులు కూడా ఈ సమాచారాన్ని సైబర్ మోసాల నివారణకు చురుగ్గా వినియోగిస్తున్నాయని పేర్కొంది.

దేశంలో యూపీఐ చెల్లింపులు అత్యంత ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో, ఈ కొత్త వ్యవస్థ లక్షలాది మంది పౌరులను సైబర్ మోసాల బారిన పడకుండా కాపాడగలదని భావిస్తున్నారు. అనుమానిత మోసాలపై టెలికాం, ఆర్థిక రంగాల్లో త్వరితగతిన, సమష్టిగా చర్యలు తీసుకోవడానికి ఎఫ్ఆర్ఐ వీలు కల్పిస్తుంది. సైబర్ నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలిన, పునఃపరిశీలనలో విఫలమైన, నిర్దేశిత పరిమితులను మించిన మొబైల్ నంబర్ల జాబితాను టెలికాం శాఖకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రమం తప్పకుండా సంబంధిత సంస్థలతో పంచుకుంటుంది. ఈ నంబర్లను కూడా సాధారణంగా ఆర్థిక మోసాలకు ఉపయోగిస్తుంటారు. ఏదైనా అనుమానిత మొబైల్ నంబర్‌ను గుర్తించిన వెంటనే, దానిపై విశ్లేషణ జరిపి, ఆర్థిక రిస్క్ స్థాయిని నిర్ధారించి, ఆ సమాచారాన్ని డీఐపీ ద్వారా అన్ని భాగస్వామ్య పక్షాలకు ఎఫ్ఆర్ఐ తక్షణమే తెలియజేస్తుంది. టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి, జాతీయ స్థాయిలో సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అమలు చేయడానికి, భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయడానికి టెలికాం శాఖ కట్టుబడి ఉందని, తద్వారా పౌరులందరికీ సురక్షితమైన టెలికాం వాతావరణాన్ని కల్పిస్తామని డాట్ స్పష్టం చేసింది.

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. ‘ఆంధ్రుల హక్కు – విశాఖ ఉక్కు’ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ హయాంలోనే స్టీల్ ప్లాంట్ స్థాపించబడిందని, ఆ సమయంలో లాభాల బాటలో నడిచిందని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే “కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చిది చేయాలి” అన్న చందంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ప్లాంట్‌కు అవసరమైన ముడి సరుకు అందకుండా చేయడం, సొంత గనులు కేటాయించకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు రూ.11 వేల కోట్లు ఇచ్చిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇచ్చినట్లే ఇచ్చి అందులోంచి రూ.8 వేల కోట్లను బ్యాంకు రుణాల కింద వెనక్కి తీసుకున్నారని ఆమె వివరించారు. మిగిలిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలంటే ఏకంగా 5 వేల మంది ఉద్యోగులను తొలగించాలని షరతు పెట్టారని, ఇది ప్లాంట్‌ను అదానీ వంటి వారికి కట్టబెట్టే కుట్రలో భాగమేనని షర్మిల ఆరోపించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ఇది న్యాయంగా ఉందా అని ఆమె ప్రశ్నించారు. “ప్రధాని మోదీకి మీరు ఊడిగం చేస్తున్నారా? కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? మోదీతో లాలూచీ పడ్డారా? లేక ఈ కుట్రలో మీరూ భాగస్వాములా?” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనిత

- మొదటి పేజి తరువాయి

న్ని పురస్కరించుకుని జూన్ 21వ తేదీన విశాఖ సాగర తీరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితర ఉన్నతాధికారులతో కలిసి హోంమంత్రి అనిత బీచ్ రోడ్డులో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్లను ఆమె కూలంకషంగా పరిశీలించారు. యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

### తిలకించేందుకు తరలివచ్చిన ప్రజలు -హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, మే 21**

వలేటివారిపాలెం మండలం జెడ్ ఉప్పలపాడులో సీతా రాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణో త్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చారు. రామాలయంలో నిర్వహించిన వేడుకలో భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు, టిడిపి సీనియర్ నాయకుడు సోమినేని రవీంద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి అక్షింతలు, తీర్థ ప్రసాదలను అందజేశారు.



పెన్ పవర్ ప్రకాశం

## సాక్షాత్తు ప్రధాని పునాది వేసిన అభివృద్ధి పనులే

# నత్తనడకన సాగుతున్నాయి

**గిద్దలూరు రైల్వేస్టేషన్ అబివృద్ధి పనులే ఉదాహరణ**

**2024 ఫిబ్రవరి 26న వర్చువల్ గా**

**రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు పునాది రాయి**

**అయినా నేటికి పూర్తికాని పనులు**

**కాంట్రాక్టర్ , సబ్ కాంట్రాక్టర్కు అప్పగించటమేనా**

**పనులన్నీ నాసిరకం గానే**

**అధికారుల పర్యవేక్షణ కరువు**

**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

గిద్దలూరు పట్టణంలోని రైల్వేస్టేషన్ లో అభివృద్ధి పనులు ఏడాదిన్నరగా నత్తనడకన సాగుతున్నాయి. జరిగే పనులుకూడా నాసిరకంగానే జరుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ రైల్వేస్టేషన్ అభివృద్ధికి రైల్వేశాఖ 13 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ అభివృధిపనులకు సాక్షాత్ భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జీ 1924 ఫిబ్రవరి 26న వర్చువల్ గా శంఖుస్థాపన చేశారు. దాదాపుగా ఏడాదిన్నర అయినా అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రధాన మంత్రి శంఖుస్థాపన చేశారు ,స్టేషన్ లో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగి పట్టణం నడి బొడ్డున సర్వాంగ సుందరంగా ఉంటుందని ఆశపడ్డ రైల్ ప్రయాణికుల ఆశలు ఆడియాశలయ్యాయి. ఈ అభివృద్ధి పనులకు కాంట్రాక్టు దక్కించుకున్నా కాంట్రాక్టర్ మరొకరికి సబ్ కాంట్రాక్టు ఇవ్వటంమే పనుల నట్టనడకకు కారణం అంటున్నారు. సబ్ కాంట్రాక్టర్ అప్పుడప్పుడు పనులు చేసి మధ్యలో పనులు మానేస్తున్నారని ఆరోపణలు విపిస్తున్నాయి. ప్రస్తుతం రైల్వేస్టేషన్ లో ఫ్లాట్ ఫారంపై రేకుల షెడ్లు నిర్మాణం చేశారు. ఈ షెడ్లు ఏపాటి వర్షం వచ్చినా వర్షపునీరు కారుతున్న నేపథ్యంలో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కాకుండా స్టేషన్లో గ్రానైట్ బండలను



పరుస్తున్నారు. ఈ పనులు నాసిరకంగా సాగుతున్నాయి. ఇదికూడా కొంతమేర వేసి ఆపివేశారు. అరకొరవ పనులతో ప్రయాణికులు ఇబ్బందులు పడక తప్పటం లేదు. ఫ్లయో బిర్జకి ఇరువైపులా లిఫ్ట్ ల నిర్మాణం చేస్తున్నారు ఈ పనులు మాత్రం గత రెండురోజుల నుండి కొంత ఊపందుకున్నాయి. ఇక రైల్వేస్టేషన్ ముందు భాగం ఎల్వేషన్ పనులు ప్రారంభం కాలేదు, స్టేషన్ ప్రహరిని కూల్చారు కానీ నిర్మాణం చేపట్టలేదు. ఫ్లాట్ ఫారంపై వేసిన రేకుల షెడ్లకు పైనపడిన వర్షపునీరు బయటికి వెళ్లేందుకు వేసిన పైపుల గుండా వర్షపునీరు వెళ్ళక స్టేషన్లోకి ఫౌంటెన్ గా చిమ్ముతున్నాయి. ఇక స్టేషన్ లోకి వెళ్లే ఎంట్రెన్స్ లో






ఏపాటివర్షం కురిసినా కారుతుండటం వలన ప్రయాణికుల వెతలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కాకుండా మరెన్నోసమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్ ప్రధాన మంత్రి శంఖుస్థాపన




చేసినపనులే జాప్యం జరుగుతుంటే ఇక ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ఆరోపించారు. నిర్దేశించిన పనుల్లో 10 శాతం పనులు పూర్తి కాలేదని సంబంధిత సిబ్బందే గుసగుస లాడుతున్నారు. ఇంకా రైల్వేస్టేషన్ లో నిర్దేశించిన అభివృద్ధి పనుల్లో అనేకం పెండింగులో నే ఉన్నాయని అంటున్నారు. స్టేషన్ ఎల్వేషన్ పనులు, రైల్ బోగీలను తెలిపే ఇండిక్టేటర్లు, లైటింగ్, ప్రహరీ అనౌన్స్ మెంట్ మైకులు ఇలా చూసుకుంటే అనేక పనులు పెండింగులో ఉన్నాయి. ఈ పనులను పర్యవేక్షించే అధికారులు కూడా పట్టించుకోటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అభివృధిపనులు శరవేగాంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు , రైల్ ప్రయాణికులు కోరుతున్నారు. మళ్ళీ ఎన్నికల వరకు అభివృద్ధి పనులను నానపెట్టవడాని కోరుతున్నారు.

# జిల్లాలో నెల రోజులపాటు యోగా పై అవగాహన కార్యక్రమాలు - జిల్లా కలెక్టర్ వెల్లడి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 21**

దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను నిత్య సాధన చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా బుధవారం ఉదయం ఒంగోలు నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో జరిగిన మెగా యోగ సాధనలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జూన్ 21వ తేదీన నిర్వహించనున్న11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రంలోని విశాఖకు వస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా యోగ పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రాబోయే నెల రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు పట్టణాల్లో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ యోగేంద్ర కార్యక్రమాన్ని నెల రోజులపాటు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందుకనుగుణంగా యోగ సాధన వలన కలుగు ప్రయోజనాలను ప్రజలకు తెలియచేసేలా రాబోయే నెల రోజుల పాటు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని పాఠశాలలు, కళాశాలల్లో యోగ సాధన పై అవగాహన కలిగించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. యోగాను నిత్యం సాధన చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సాకారమవుతుందన్నారు. యోగా చేయడం వల్ల కలిగే లాభాలు అందరికీ తెలుసునని, దాన్ని తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాల్సి ఉందన్నారు. తద్వారా అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు వీలుంటుందన్నారు. ఇదే నినాదాన్ని సైతం స్వచాంధ్ర విజన్- 2047 లో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి హ్యాపీ, హెల్దీ, వెల్ది సిటిజెన్ లుగా ఉండాలని పేర్కొన్నారన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బి ఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ, భారత దేశంలో పుట్టిన యోగా యొక్క ప్రాముఖ్యతను గుర్తించి 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ






యోగా దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. యోగా మన శారీరక, మానసిక, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది మరియు మనస్సును ప్రశాంతంగా ఉంచుతుందన్నారు. ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, యోగా అంటే అందరికి తెలిసిందే, యోగా వలన మనస్సు, శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అర్ధ గంట పాటు యోగా సాధన చేయడం వలన మానసిక ఒత్తిడిని తగ్గించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనం సాగించడానికి ఎంతో సహాయపడుతుందన్నారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ మాట్లాడుతూ, యోగాను ప్రపంచానికి తెలియచేసింది భారత దేశమన్నారు. మన ప్రాచీన సంస్కృతిలో యోగా ఒక భాగమని, దీనిని అందరూ అభ్యసించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించాలన్న ఉద్దేశ్యంతో పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోది యోగా










దినోత్సవానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ మన దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలన్నారు. ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాల న్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాబోయే నెల రోజులు పాటు ఒక ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ తయారు చేసుకొని జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో యోగ సాధన చేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు యోగ సాధనలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు పతంజలి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో విద్యార్థులు, యోగ సాధకులు, జిల్లా అధికారులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆయుష్ శాఖ ఆర్డిడి పద్మజాతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్‌కు రూ.15 వేలు విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని అర్ధవీడు మండలం, బొల్లుపల్లె పంచాయతీకి చెందిన కాయకాకుల రవికుమార్, పోక వెంకట శివ, పోక సురేష్ లు మర్యాపూర్వకంగా కలిసి అన్న క్యాంటీన్ నిర్వహణకు తమ వంతు సహకారంగా రూ. 15 వేలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే కు అందచేశారు. ఈ సందర్బంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.

## యల్లా వారి ఇంట జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

గిద్దలూరు పట్టణం, చిన్న మార్కెట్ సమీపంలోని ఎస్.ఎస్ ప్లాజా లో పట్టణానికి చెందిన పంచాయతీ సెక్రటరీ యల్లా రాజేంద్ర ప్రసాద్ కుమారుడు మణికంఠ, మహేశ్వరీ లకు జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, ఉలాపు బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి ఎండిఓ ను కలసిన బిజెపి నాయకులు



**పొదిలి, పెన్ పవర్, మే 21**

పొదిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈదర విజయలక్ష్మిని కలిశారు విజయలక్ష్మి ఇటీవల బదిలీపై పొదిలి ఎంపీడీవో గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు బుధవారం నాడు ఆమెను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు అలాగే ఎంపీడీవో విజయలక్ష్మిని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఎంపీడీవో విజయలక్ష్మిని కలసిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, జిల్లా బిజెపి కో కన్వీనర్ సయ్యద్ ఖాదర్ భాష, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు యుద్ధం మహేష్, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ చంద్రశేఖర్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ రఫీ, ఎస్ భాషా తదితరులు ఉన్నారు.

## పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం - జిల్లా కలెక్టర్ వెల్లడి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 21**

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి జనవరి 23వ తేదిన సుభాష్ చంద్ర బోస్ ఆపద ప్రబంధన్ పురస్కారమును విపత్తుల నిర్వహణలో విశిష్ట సేవలు చేసినవారిని గుర్తించుటకు ఏర్పాటు చేసియున్నారు. ఈ పురస్కారమును అర్హత కలిగిన వ్యక్తులకు లేదా సంస్థలకు ఇవ్వబడును. కావున 'సుభాష్ చంద్ర బోస్ ఆపద ప్రబంధన్ పురస్కారము-2026 కు అర్హత కలిగిన వారు 01.05. 2025 నుండి 30.09.2025 వరకు వెబ్ సైట్ లో దరఖాస్తులను నమోదు చేసుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు.

## లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అంద చేసిన ఎమ్మెల్యే దామచర్ల

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 21**


ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ బుధ వారం తన నివాసంలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గం లోని 13 మంది లబ్ధిదారులకు 12,25,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అంద చేసారు.



# తుపాకులు బాంబులతో సాధించేది ఏమీ లేదు

## తీవ్రమౌతున్న తీవ్రవాద తుపాకులు -తీవ్రవాదాన్నిఅరికట్టండి. శాంతిని నెలకొల్పండి

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూపరెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ మే 21**

బాంబులతో సాధించేది ఏమీ లేదు బూడిద తప్పు. తీవ్రవాదాన్ని అరికట్టండి. శాంతిని నెలకొల్పండి. ఉన్మాదము తలకెక్కిన ఉగ్రవాదము అనేది అంతర్జాతీయ సమస్య. రక్తము రుచి మరిగిన నరరూప రాక్షసుల వలన మానవాళికి, ప్రపంచ శాంతికి ముప్పు వాటిల్లుతుందని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు జనవిజ్ఞానవేధికలో జరిగిన జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం సందర్బంగా జరిగిన కార్యక్రమంలో స్వరూపరెడ్డి ప్రసంగించారు. ప్రపంచంలో అహింస, శాంతి పై అవగాహన కల్పించి, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన జవానుల త్యాగాన్ని స్మరిస్తూ, వారికి అర్పించే నివాళి యన్నారు. తీవ్రవాద చర్యలు రూపుమాపి దేశ ప్రజలు సహజీవనముతో మెలగాలన్నదే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని స్వరూపరెడ్డి పేర్కొన్నారు. ఒకవైపు ఉగ్రవాదం, మరి ఒకవైపు మతోన్మాదం రెండు తలల నాగుపాముల బుసలు కొడుతుందని. ఉగ్రవాదంతో, మతోన్మాదముతో ప్రపంచంలో ఏ ఒక్క సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. మానసిక రుగ్మతతో పైశాచిక దాడులకు పాల్పడుతున్నారని. తమది పవిత్ర ఆశయము అంటూ. సమాజ వ్యతిరేక మార్గాలను ఎంచుకుంటారన్నారు ఉగ్రవాదం, తీవ్ర వాదం అనేవి ఓ ప్రాంతానికో లేదా ఓ వర్గానికో పరిమితం కాలేదని. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అతిపెద్ద సమస్య. వాతావరణ కాలుష్యం, అవినీతి, మతోన్మాదంతో కూడిన ఉగ్రవాదం అనేవి నేడు అత్యంత ప్రమాదకరమైన సమస్యలుగా మారాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదుల లక్ష్యం ఒక్కటే ఎదుటి వారిని దారుణంగా చంపడం. ఉగ్రవాదం అనేది ఒక అంతర్జాతీయ సమస్య. మతం వేరు. మతోన్మాదం వేరు. మనిషి తనకు నచ్చిన మతాన్ని తీసుకోవచ్చు. ఆ మత సూత్రాల ప్రకారం నడుచుకోవచ్చు. మత సంబంధిత కార్యక్రమాలని శాంతియుతంగా చేసుకోవచ్చు. ఆ మేరకు రాజ్యాంగం ప్రతి పౌరుడికి వెసులుబాటు కల్పిస్తుందన్నారు. మతం అనేది పూర్తిగా వ్యక్తిగత విషయం. కానీ మతోన్మాదం అనేది ప్రమాదకరమైన విషయంగా చెప్పవచ్చునన్నారు ఎందుకంటే తమ మతమే గొప్పదని, తాము చెప్పిన విషయాలని మాత్రమే ఎదుటివారు విని ఆ మేరకు నడుచుకోవాలని ఇతరులను బలవంత పెట్టడం, వారిని ఇబ్బంది పెట్టడం అనేవి మతోన్మాదం క్రిందకు వస్తాయన్నారు. ఫలితంగా ఎదుటివారు తమ హక్కులు కోల్పోతారని. ప్రపంచ వ్యాప్తంగా వివిధ మతాలకు చెందిన అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన ప్రజలు ఇటువంటి చేష్టలకు బలౌతూనే వున్నారన్నారు. ఉగ్రవాదులు ప్రధానంగా హింసనే తమ ప్రధాన ఆయుధంగా ఎంచుకుంటారని. కొన్నిసార్లు వివిధ దేశాలు కూడా ఈ ఉగ్రవాదులని పెంచిపోషిస్తుంటాయనిపేర్కొన్నారు. శ్రీలంకలో ఎల్ టి టీ ఈ ఆనే తీవ్రవాద సంస్థ అక్కడ తమిళ భాష మాట్లాడే ప్రజల కోసం వివిధ రూపాల్లో పోరాడుతూ చివరకు ఆత్మాహుతి దళంగా అవతరించిందన్నారు. 1984, అక్టోబరు 31న తల్లి ఇందిరాగాంధీ మరణముతోప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ 1989, డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. ఎల్.టి.టి.ఈ చేసిన మానవ బాంబు దాడిలో శ్రీ పెరంబుదూర్ లో ఎన్నికల ప్రచారంలో ఆయన మరణించారని. జాతీయ ఉగ్రవాదవ్యతిరేక దినోత్సవం మే 21న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారని. స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజు జాతీయ ఉగ్ర వాదవ్యతిరేక దినోత్సవంగా జరుపబడుతుందన్నారు. ఇప్పుడు తీవ్ర వాదం, ఉగ్ర వాదం అనేవి కొన్ని దేశాల్లో సరిహద్దు సమస్యగా మారిందని. వీరు అక్రమంగా ఆయుధాలుసేకరిం చుకోవడం, వివిధ రకాల మార్గాల్లో భారీ ఎత్తున డబ్బునిసంపాదించడం, జన సమూహాలని లక్ష్యంగా చేసుకుని దాడులు జరపడం వంటివి చేస్తుంటారని పేర్కొన్నారు. అయితే వివిధ ప్రాంతాల్లో ఉన్న వివిధ ఉగ్రవాద సంస్థల లక్ష్యాలు వేరు వేరుగా ఉంటాయన్నారు. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఉగ్రవాద సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఉగ్రవాదులని ప్రోత్సహించే దేశాలను నిషేధించాలని. ఉగ్రవాద సంస్థలకు నిధులు అందకుండా చూడాలని,. కానీ విచాకర విషయం ఏమిటంటే ఒసామా బిన్ లాడెన్ వంటి వారిని అగ్రదేశాలే పెంచి పోషించాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ధోరణి మారక పోతే చివరకు ప్రపంచం వారి చేతుల్లోకి పోయినా ఆశ్చర్యం లేదన్నారు. అందుకే గౌతమ బుద్ధుడు బోధించిన అహింసా మార్గమే ఉత్తమమైనదన్నారు. ఆమార్గమే మనకు శరణ్యమని, ఉగ్రవాదులు ల తుథముట్టించాల్సిందే అని ఆయాన తెలిపారు.



## రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో కీలక సమీక్ష

### - జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేసిన సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ మే 21**

ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ల కు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి బుధవారం రెవెన్యూ అంశాలు, రీ సర్వే, నివేశన స్థలాల వెరిఫికేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో రీసర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ, జిల్లా లో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటి పట్టాల వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ ఎన్ సీసీ క్యాడెట్లకు అవార్డులు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 21**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ సీసీ క్యాడెట్లు వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బెస్ట్ క్యాడెట్లుగా అవార్డులు అందుకున్నారు. ఒంగోలు ఆర్జేయూ కేటీలో ఈనెల 12 నుంచి 21 వరకు జరిగిన యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ - 2 లో క్విస్ కళాశాలకు చెందిన ఎన్ సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. క్యాంప్ లో భాగంగా నిర్వహించిన ఆర్మీ డ్రిల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పూర్ణిమ బెస్ట్ క్యాడెట్ గా నిలిచింది. టెంట్ పిచ్చింగ్ కాంపిటీషన్ లో అత్యంత తక్కువ టైంలో టెంట్ వేసిన ఉపదేశ్, విజయ్, అభిషేక్, హరిశంకర్, జయంత్, కరీంభాష, వెంకటేశ్ మొదటి బహుమతి సాధించారు. దాంతో పాటుగా తల్ సైనిక్ షూటింగ్, అబస్టకల్ ట్రైనింగ్ లో ప్రతిభ కనబరిచిన వెంకటేశ్, జయంత్, హేమసాయి, విజయ్, అభిషేక్, ఉపదేశ్ లు చీరాలలో జరగబోయే తదుపరి క్యాంప్ కి ఎన్నికయ్యారు. ప్రకాశం జిల్లా నుంచి కేవలం క్విస్ కళాశాల విద్యార్థులు మాత్రమే నెక్ట్స్ లెవెల్ ట్రైనింగ్ కి ఎన్నికైనట్లు ఎన్ సీసీ చీఫ్ రమణయ్య తెలియజేశారు. బహుమతులు, అవార్డులు సాధించిన క్యాడెట్లను, వారికి ట్రైనింగ్ ఇచ్చిన రమణయ్య, ఎన్ సీసీ డీన్ డాక్టర్ వాసుబాబు, శ్రీనీలాయ్ ని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో ఇంఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రశాంత్, బీఎస్ అండ్ హెచ్ హెచ్ వోడీ డాక్టర్ జి. శ్రీనివాసరావు, సీఎస్ ఈ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో శ్రీనివాస్ నాయక్






**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 21**



చంద్రశేఖరపురం మండలంలోని పెద్ద గోగులపల్లి, మిట్టపాలెం, శీలం వారిపల్లి గ్రామాలలో జరుగుతున్న జాతీయ గ్రామీణఉపాధిహామీపథకం పనులను ఏపీవో శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు ఈ సందర్భంగా ఉపాధి కూలీల మస్టర్లను, పని నాణ్య తను పరిశీలించి కూలీలకు అవ గాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ కూలీలు ఉదయము తొందరగా రావాలని ఎండలు ముదురుతున్న కొద్ది పనులు వద్ద జాగ్రత్తలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు ఉదయము 6 గంటలకు పని ప్రదేశమునకు వచ్చి 11 గంటలకు వెళ్లేటట్లు సమయ వేళలు పాటించి కొలతల ప్రకారం పని చేస్తే కూలి గిట్టుబాటు అవుతుందని తెలిపారు. అత్యధిక వేతనం పొందేలా పనిచేయలే తప్పా, పని చేయకుండా అధిక వేతనం కొరకు ప్రత్యామ్నయ మార్గాలు చూడొద్దని సూచించారు. ప్రతివారంలో చేసిన పనిని కూలీలు దగ్గర ఉండి కొలతలు తీయించుకొని ఈ వారంలో ఎంత వేతనము వచ్చిందో తెలుసుకోవాలని సూచించారు. వేతనము తగ్గినచో పని గంటలు పెంచుకొని కొలతల ప్రకారం వేతనం పొందాలని తెలిపారు. ఎవరికి ఎటువంటి చెల్లింపులు చేయవద్దని సూచించారు. పనికి రానివారినకి మస్టర్ లో హాజరు వేయడం, ఒకరి పేరు మీద ఒకరు పనికి రావడం, 18 ఏళ్లలోపు పిల్లలను వేరే వాళ్ళ పేర్లతో రానివ్వడం వంటి తప్పులు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధి హామీ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## కంకర పరిచారు... రోడ్డు వెయ్యడం మరిచారు

**కొనకనమిట్ల పెన్ పవర్ మే 21**

కొనకనమిట్ల మండల పరిధిలోని చౌటపల్లి - వద్దిమడుగు వెళ్ళే రహదారి అధ్యాయనంగా ఉంది. కంకర పరిచారు..కానీ ఏళ్ల తరబడి నుండి రోడ్డు పనులు పూర్తి చేయడంలో అధికారులు విఫలమయ్యారు. గ్రామం నుండి నిత్యం అవసరాల నిమిత్తం మార్కాపురం - పొదిలి పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వాహణాల టైర్ల నుండి కంకర రాళ్ళు ఎగిరిపడుతుండడంతో పలువురు గాయలపాలవుతున్నారు. ఈ దారిపై వెళ్ళాలంటే ద్విచక్ర వాహనదారులు సైతం భయాందోళనకు గురవుతున్నారు. చిన్న పాటి వర్షం పడినా రోడ్డంతా గుంతలుగా ఏర్పడి నీరు నిలబడి రాకపోకలకు ఇబ్బందిగా మరిందంటూ గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు దృష్టి సారించి రోడ్డు ఏర్పాటు చెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు.






## మున్సిపల్ ఉద్యోగులపై చర్యలపై ప్రజల్లో మిశ్రమ స్పందన

# తప్పు చేసిందెవరు..?

### తప్పించుకొని తిరుగుతున్నదెవరు ..?
### చేయని తప్పుకు బాధ్యులు చేశారని
### కొంతమంది ఉద్యోగుల గోడు
### ఆ కమిషనర్ పై చర్యలు లేవా?

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 21**

మున్సిపాలిటీలో సంచనలం రేకిత్తించిన కుంబకోణంలో 10 మంది ఉద్యోగులు సస్పెండ్ కు గురికావడం, పలువురు ఉన్నతాధికారులు శాఖ పరమైన విచారణకు ఆదేశించటం తెలిసిందే. ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని చేసిన తప్పుకు సస్పెండ్ అయిన ఉద్యోగులు , ఉన్నతాధికారులు కూడా తప్పు చేసినవారేనా? అనే విషయంలో ప్రజల నుంచి మిశ్రమ స్పందన కనిపిస్తుంది. ఇంకా ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న కొంత మంది ఉద్యోగులను ఎందుకు వదలివేశారు.? సంబంధంలేని వ్యక్తులను ఎందుకు బాధ్యులు చేశారు..అనే విషయంపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతుంది.

**అవినీతి జరిగింది ఇలా...**

చిలకలూరిపేట మున్సిపాలిటీలో గతంలోనే వెలుగులోకి వచ్చిన నిధుల దుర్వినియోగ ఘటనపై ప్రస్తుత ప్రభుత్వంలో పురపాలక పరిపాలన శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఐ. గంగాభవాని రూ.34,34,397లను నకిలీ రశీదుల ద్వారా దుర్వినియోగం చేసినట్లు గుర్తించబడింది. ఈ మొత్తం నుండి రూ.12,94,024/-ను తిరిగి చెల్లించినప్పటికీ మిగిలిన రూ.21,40,373లు ఇంకా వసూలు కావాల్సి ఉంది. ఈ అవినీతి ఇలా ఉంటే జూనియర్ అసిస్టెంట్ షరాఫ్‌గా పనిచేసిన నక్క జెస్సీ ప్రవీణ్ కుమార్ రూ.13,67,185లను బ్యాంకులో జమచేయకుండా దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనలు గతంలో జరిగితే ఈ ఏడాది కేసులు నమోదు చేయడం విశేషం.ఈ రెండు ఘటనలపై ఈ ఏడాది జనవరి 25వ తేదీ చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ల్లో కేసులు నమోదు చేయబడ్డాయి.

**ఆ కమిషనర్ పై చర్యలు లేవా?**

మొదటగా గంగా భవాని ను ఉద్యోగంలో తీసుకొని ఆమెకు షరాఫ్ షీట్ కేటాయించిన కమిషనర్ కు సంబంధం లేదా అయితే గంగాభవాని ఆ మున్సిపల్ కమిషనర్ హయాం నుంచే అవినీతి పాల్పడలేదా దొంగ బిల్లులు ఇచ్చి మున్సిపల్ డబ్బును వాడుకోవడం ప్రారంభం కాలేదా అయితే ప్రారంభం నుంచి ఉన్న ఆ కమిషనర్ పేరు వదిలేసి మిగతా కమిషనర్ల పేర్లను తెరపై తీసుకుని రావడం పై చిలకలూరిపేట ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**తప్పు చేసిందెవరు..? తప్పించుకొని తిరుగుతున్నదెవరు..?**

2019 నుంచి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతికి పాల్పడిందని గతంలోనే వెలుగులోకి వచ్చింది. కౌన్సిల్ సభ్యులు

సైతం ఈ అవినీతిపై సమావేశాల్లో ప్రశ్నించారు. తప్పు జరిగిందని, తిరిగి నగదు రికవరీ చేయడానికి ప్రయత్నిస్తున్నామని అప్పటి మున్సిపల్ కమిషనర్ తప్పుకొనే ప్రయత్నం చేశారు. అసలు ఈ వ్యవహారంలో గతంలో ముగ్గురు రెవిన్యూ క్లర్కులు (ఏ-1), రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేసిన వ్యక్తి పేర్లు లేకపోవడం విశేషం. ఇక్కడ ఒక విషయం గమనించాలి. ప్రస్తుతం అవినీతిలో నలుగురు రెవిన్యూ క్లర్కులను సస్పెండ్ చేశారు. ఈ సంఘటన జరిగిందని చెబుతున్న కాలంలో మరో ముగ్గురు రెవెన్యూ క్లర్కులు విధులు నిర్వహించారు. ఈ వ్యవహారంలో వారిని ఎందుకు తప్పించారు. ఆ అనంతరం వచ్చిన వారిపైనే చర్యలు తీసుకున్నారన్నది సమాధానం లేని బేతాళ ప్రశ్న. ఇక్కడే మరో విషయం గమనించాలి. ప్రతి రెవెన్యూ క్లర్కు రెవిన్యూ ఆఫీసర్ కనుసన్నల్లోనే పనిచేయాల్సి ఉంటుంది. ప్రతి పత్రంపై ఆర్వో సంతకం, అజామాషి తప్పని సరి. నలుగురు రెవెన్యూ క్లర్కులపై చర్యలు ఉన్నప్పుడు అప్పుడు బాస్‌గా వ్యవహరించిన ఆర్‌వోపై కూడా చర్యలు ఉండాలి కదా. ఇదే క్రమంలో ప్రస్తుతం సస్పెండ్‌కు గురైన నలుగురు రెవెన్యూ క్లర్కులపై చర్యలు ఉన్నప్పుడు, వారి కన్నా ముందు పనిచేసిన వారిని ఈ వ్యవహారంలో ఎందుకు తప్పించారు.దీంతో ఆర్వోగా పనిచేసిన వ్యక్తిపై ఎందుకు చర్యలు లేవన్నది ప్రజలను తొలస్తున్న మరో ప్రశ్న. కొసమెరుపు ఏమిటంటే అప్పట్లో ఆర్వోగా పనిచేసిన వ్యక్తి బదిలీపై వెళ్లి తిరిగి పదోన్నతిపై చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయానికి మేనేజర్‌గా రావడం. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది. న్యాయం అనేది ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తించాలి. నేరం చేసిన వారిని శిక్షించడమే కాదు, నేరం చేయని వారిని కూడా రక్షించాలి. న్యాయం అంటే తప్పు చేసిన వారిని శిక్షించడం, తప్పు చేయని వారిని అన్యాయంగా శిక్షించకుండా రక్షించడం. మరి ఈ దిశగా ఉన్నతాధికారులు ఆలోచిస్తారా..!!:

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# గుడివాడలో 8 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.400కోట్లు మంజూరు

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.!

### గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం
### గేట్ల వద్ద ఆర్.ఓ.బి నిర్మాణ ప్రతిపాదనలపై
### అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే వెనిగండ్ల
### గుడివాడ అభివృద్ధికి మెగా ప్రాజెక్ట్
### అందించిన ఎంపీ బాలసౌరీ
### గుడివాడ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు దోహదం చేస్తాయి





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 21**

గుడివాడ 21: గుడివాడలో రైల్వే గేట్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి 400 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలు, స్థానిక సానుకూలతలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని 8 గేట్ల వద్ద ఆర్.ఓ.బి మరియు ఆర్.యు.బిల నిర్మాణ ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు ఆయన చెప్పారు. రైల్వే గతి శక్తి పథకంలో భాగంగా మంజూరైన 400 కోట్ల నిధులతో చేపట్టనున్న నిర్మాణాలపై రైల్వే, నేషనల్ హైవే, రెవెన్యూ, మోర్తు శాఖల అధికారులతో గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఆర్డీవో బాలసుబ్రమణ్యం బుధవారం ఉదయం సమావేశం అయ్యారు. సమావేశంలో రైల్వే గేట్ల వద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, తదితర ఇబ్బందులను రెవెన్యూ మరియు ఎన్.హెచ్.ఐ అధికారులు గూగుల్ మ్యాప్ ద్వారా వివరించారు. గేట్ల వద్ద ఆర్ఓబి అండర్ బిడ్జిల నిర్మాణాలకు ఉన్న అనుకూలతలు తెలిపిన రైల్వే శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసరావు ప్రాజెక్టుల నిర్మాణానికి డీపీఆర్ ల సిద్ధం. రైల్వేలోని వివిధ శాఖల అధికారుల ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలను ఎమ్మెల్యే రాము అధికారులకు వివరించారు.ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు జరగాలని నిర్మాణాల అనంతరం ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికార యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న రైల్వే గేట్ల సమస్యల పరిష్కారానికి ఎంపీ వల్లభనేని బాలసౌరీతో కలిసి కృషి చేస్తున్నానన్నారు.తాము చేసిన కృషి ఫలించిందని నియోజకవర్గంలో 8 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి రైల్వే బోర్డు 400 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. మంజూరైనలతో నిధులతో చేపట్టనున్న నిర్మాణాలపై సమావేశంలో చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామన్నారు.

**8చోట్ల నిర్మాణాలకు నిర్ణయం...:** గుడివాడ పట్టణంలోని బేతవోలు - ధనియాల పేట గేట్లను కలుపుతూ వై జంక్షన్ బ్రిడ్జి మందపాడు రైల్వే గేటు వద్ద ఐ ఆకారంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి నిర్ణయించామన్నారు.

అదేవిధంగా కేసీఆర్ కళాశాల రోడ్డులో గల గేటు పై ఆర్ఓబి నిర్మించాలని ప్రతిపాదనలు వచ్చిన.... స్థానిక పరిసరాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణానికే మొగ్గు చూపమన్నారు.రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో గల గేటు వద్ద రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పొలాలకు రోడ్డు, మోటూరు రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలోని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆర్ఓబి అండర్ బ్రిడ్జి, డోకిపర్రు గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి, వడ్లమన్నాడు గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు.ఇవే కాకుండా ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. ఈ ప్రాజెక్టులు మంజూరు కావడం శుభదినమని గుడివాడ అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా ప్రాజెక్ట్ రావడంలో కృషిచేసిన ఎంపీ బాలసౌరీకు గుడివాడ ప్రజల తరపున ఎమ్మెల్యే రాము హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టులు త్వరగతిన కార్యరూపం దాల్చేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్.హెచ్.ఎ. డి ఈ సత్యనారాయణ, ఏ.ఈ శరత్ చంద్ర,కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులు నిరంజనరావు,ఆర్.అండ్.బి డి డిఇ కామేశ్వర రావు,మోర్తు శాఖ అధికారి వెంకట్, టూ టౌన్, రూరల్ సీఐలు నాగ దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, రైల్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి, సర్వే, మోర్తు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ తల్లి సన్నిధిలో ఎమ్మెల్యే -కాగిత







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 21:**

కృత్తివెన్ను మండలం కొమళ్ళపూడి గ్రామంలో పోలేరమ్మ తల్లి ఆలయంలో పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. కృత్తివెన్ను మండలం కొమళ్ల పూడి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడే రైతులకు రాయితీపై దాణా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పశువులను పెంచే రైతులందరికీ 11 10 విలువైన దానా బస్తాలను 50% రాయితీతో 555 అందజేసి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పశుసంవర్ధక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ఉద్యోగుల ఆందోళన ఉధృతం

## సెప్టెంబర్ 1న "పెన్షన్ మార్చ్"కు పిలుపు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 21:**

సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న గుంటూరు నుండి విజయవాడ వరకు భారీ ఎత్తున "పెన్షన్ మార్చ్" నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాజీ పఠాన్, ప్రధాన కార్యదర్శి కరిమి రాజేశ్వరరావుపిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 తర్వాత ప్రభుత్వ రంగ శాఖలలో ఉద్యోగంలో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు దాదాపు 3.5 లక్షల మంది ఉన్నారని సీపీఎస్ విధానం ఈ ఉద్యోగుల జీవితాలను దుర్భరం చేసిందని, గత 21 సంవత్సరాలుగా కష్టాలు, నష్టాలు, అణచివేత, ఆత్మగౌరవ భంగం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై అధికారులు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా స్పందన కరువైందని నాయకులు పేర్కొన్నారు.సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ 2015లో ఏపీసీపీఎస్ఈఎ సంఘం ఏర్పడిందని, 2017లో గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించిందని పేర్కొంది. అయినప్పటికీ, సమస్యలు కొండలాపేరుకుపోతున్నాయనితమసమస్యలపైశాంతి యుతంగాప్రభుత్వానికి,అధికారులకు, పౌర సమాజానికి తెలియజేయడానికి దశలవారీ నిరసన కార్యక్రమాలు చేపట్టామని అసోసియేషన్ తెలిపింది.ఇప్పటికే రెండు విడతల "చైతన్య యాత్ర"లు నిర్వహించారు. మే 1న మే డే సందర్భంగా చిత్తూరు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించడంతో మొదటి విడత యాత్ర ప్రారంభమై, 8 జిల్లాల్లో సాగి మే 5న నంద్యాలలో విజయవంతంగా ముగిసింది. ప్రభుత్వ స్పందన లేకపోవడంతో, మే 19 నుండి నెల్లూరులో మొదలై, మే 23న రాజమండ్రిలో ముగిసే విధంగా రెండవ విడత "చైతన్య యాత్ర" నిర్వహించబడిందని అన్నారు.ఈ సమావేశంలో ఏపీసీపీఎస్ ఈ ఎ సంఘం సభ్యులు, ఏపీజీ ఈ ఎ కృష్ణాజిల్లా అధ్యక్షులు పి. రాము, కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి రాంబాబు, ఉపాధ్యక్షులు లోకేశ్, కోటేశ్వరరావు, చిల అన్మర్, కె.వి. రమణ, దుర్గేష్, రాజేష్, రవి, బాలాజీ పరమేశ్వరరావు, సురేష్ నాయక్, కృష్ణ జిల్లా కార్యదర్శి తోట వర ప్రసాద్, బంటుమిల్లి తాలూకా కార్యదర్శి జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు మట్టి ఖర్చులు అందజేత

*మినీ మహానాడులో చెక్కులు అందజేసిన మంత్రి : కొల్లు కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 181 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.9.05లక్షలు అందజేత.*





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 21:**

మచిలీపట్నం నియోజకవర్గంలో అకాల మరణం చెందిన 53 మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు మట్టి ఖర్చుల నిమిత్తం కొల్లు ఫౌండేషన్ తరపున ఒకొక్క కుటుంబానికి రూ.5వేలు చొప్పున మంత్రి కొల్లు రవీంద్ర అందజేశారు. బుధవారం స్థానిక గోల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడులో మంత్రి రవీంద్ర చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 181 మంది కార్యకర్తల కుటుంబాలకు రూ.5వేలు చొప్పున రూ.9.05లక్షలు అందజేసినట్టు మంత్రి రవీంద్ర తెలిపారు.

## గంగా పార్వతీ సమేత శ్రీ భీమేశ్వర స్వామి ప్రతిష్టా మహోత్సవ వేడుకలో పాల్గొన్న మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 21 :**

మండలంలోని గోవిందపురం గ్రామంలో గంగా పార్వతీ సమేత శ్రీ భీమేశ్వర స్వామి మరియు పరివార దేవతల జీవ ధ్వజ, పున ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుండగా గ్రామ ప్రజలు మరియు భక్త బృందం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆ ప్రతిష్టా మహోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ అమ్మవారి మరియు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఈ ప్రతిష్టా మహోత్సవములో వారికి సాదర స్వాగతం పలికిన గుత్తాయా మలయ్య, నీరుకొండ బసవయ్య, పావులూరి చంద్రమౌళి, నీరుకొండ సుబ్బారావు, పెద్ది కిషోర్, కల్లం చంద్రశేఖర్ రెడ్డి, శశిధర్తదితరులు.

## లోకేష్ చేత "షైనింగ్ స్టార్" అవార్డుతో దివ్యశ్రీకి ఘనంగా సత్కారం

**వేటపాలెం, పెన్ పవర్, మే 21**

ఉండవల్లిలోని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖామంత్రి నారా లోకేష్ క్యాంప్ కార్యాలయంలో ఇటీవల పదవ తరగతి ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 47 మంది విద్యార్థులను లోకేష్ క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగింది. వేటపాలెం మండలం పందిళ్ళపల్లి హైస్కూల్ నుండి 596 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన సజ్జా దివ్యశ్రీని మెడల్, శాలువా, జాతీయ, అంతర్జాతీయ స్ఫూర్తి ప్రదాతలు రచించిన తొమ్మిది పుస్తకాలను అందించి, "షైనింగ్ స్టార్"గా అభివర్ణిస్తూ మంత్రి నారా లోకేష్ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే పట్టుదలతో ముందుకు వెళ్తున్నామని, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ సంస్కరణలు చేపడుతున్నామని తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను చూస్తుంటే గర్వంగా ఉంది. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యసాధన కోసం జీవితంలో కసితో ముందుకు సాగాలని, ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థకు మీరే అంబాసిడర్లని, ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. వచ్చేనెల జూన్ 9న నగదు ప్రోత్సాహంతో రాష్ట్రవ్యాప్తంగా "ప్రతిభా పురస్కారాలు" అందజేస్తామని తెలియజేశారు.



# పొదిలి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా!

## మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి











మున్సిపల్ కమిషనర్ నారాయణరెడ్డి పనితీరు పట్ల ప్రజలు అభినందిస్తున్నారు.

**పొదిలి, పెన్ పవర్, మే 21**

పొదిలి నగర పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తానని మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి చెప్పారు ఆయన నూతనంగా పొదిలి మునిసిపల్ కమిషనర్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. నారాయణరెడ్డి కమీషనర్ గా ఉద్యోగంలో చేరినప్పటి నుండి పొదిలి ప్రాంత అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్నారు అందులో భాగంగా బుధవారం నాడు కూడా కమిషనర్ నారాయణరెడ్డి పట్టణంలో విస్తృతంగా పర్యటించి, రోడ్లను, రోడ్ల మార్జిన్ లను ఆక్రమించుకొని వ్యాపారాలు, హోర్డింగ్ లు, సైన్ బోర్డులు తదితర వాటిని తొలగింప చేశారు దీంతో మునుపెన్నడూ లేని విధంగా పొదిలి పట్టణంలోని రోడ్లు విశాలంగా కనిపిస్తూ, రవాణాకు ఉపయోగపడుతున్నాయి ఉద్యోగ ధర్మమే తన ప్రధమ కర్తవ్యం గా భావిస్తూ, విధి నిర్వహణ ను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న నూతన

# తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది

**చరిత్ర తిరగరాసేలా కడప మహానాడు నిర్వహిస్తాం.**
**సంస్థాగత నిర్మాణమే తెలుగుదేశం పార్టీకి పునాది.**
**నాలుగు దశాబ్దాలుగా పార్టీని కాపాడుతున్నది కార్యకర్తలే.**
**కార్యకర్తకు తెలుగుదేశం ఎప్పుడూ అండగా ఉంటుంది.**







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 21:**

ప్రజాస్వామ్యబద్ధమైన సిద్ధాంతాలు, విధివిధానాలు, గత 44 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీని కాపాడుతున్నాయని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగు ప్రజల కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీ స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలి. రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీలు ఏర్పడినప్పటికీ.. అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది మాత్రమే. నాడు ఏ ఆశయాలతో పార్టీని స్థాపించారో తెలుగు జాతి ఉన్నంత కాలం తెలుగుదేశం నిలిచే ఉంటుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వాలు నమోదు చేసుకుని, సంస్థాగతంగా పార్టీ కమిటీలు నిర్మించుకుంటున్నాం. గ్రామస్థాయిలో ఉన్న కమిటీల ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం చేసుకుంటున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కోటి సభ్యత్వాలతో సరికొత్త రికార్డులు సృష్టించాం. రాజకీయ నాయకుల కార్ఖానా తెలుగుదేశం పార్టీ. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఒకప్పుడు మన పార్టీలో కార్యకర్త నుండి ఎదిగిన వారే. తెలుగు జాతిని ప్రపంచ పటంపై అగ్రస్థానంలో నిలిపించడాలనే లక్ష్యంతో చంద్రబాబు శ్రమించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా ఐటీలో మన తెలుగు వారు అగ్రస్థానంలో ఉన్నారు. 42 సంవత్సరాలుగా తిరుగులేని నాయకత్వంతో ముందుకు వెళ్తున్నాం. కొత్త ఆలోచనతో కుటుంబ సాధికార సారథుల్ని నియమించుకుని పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసుకుంటున్నాం. ఈ వ్యవస్థను పటిష్టపరచుకుంటే.. 2029 ఎన్నికల్లో 100 % స్ట్రైక్ రేట్ సాధిస్తాం. 2014 లో గెలిచిన తర్వాత ఈ విధానాన్ని అమలు చేయాలనుకున్నప్పటికీ కుదరలేదు. ఫలితంగా 2019లో ఓటమి పాలై రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసుకున్నాం. కుట్రలు కుతంత్రాలు, అరాచకాలకు పాల్పడ్డారు. ఎన్ని కేసులు పెట్టి వేధించినా.. తెలుగుదేశం పార్టీ నాయకులు చెక్కు చెదరకుండా నిలబడ్డారు. అక్రమ కేసులో నన్ను అరెస్టు చేసి జైల్లో పెట్టినపుడు.. పార్టీ కార్యకర్తలు అందించిన భరోసా ఎప్పటికీ మరచిపోలేను. పైగా భారీ మెజార్టీతో విజయం సాధించాం. పార్టీ నిర్మాణం నుండి కార్యక్రమాల వరకు అన్నింటా కార్యకర్తలకు గౌరవం ఇస్తున్నారు. కష్టబడి పని చేసిన వారు ఎక్కడున్నా పదవులిచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. నాడు కొనకళ్ల నారాయణరావు బచ్చుల అర్జునుడు, నడకుదిటి నరసింహరావు, ఇలా ఎంతోమంది ఈ ప్రాంత నాయకులకు పిలిచి గౌరవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. గత ఐదేళ్లు సంక్షేమం పేరుతో చేసిన దోపిడీని గుర్తించి.. జగన్ రెడ్డిని ఇంటికి పంపించారు. వైనాట్ 175 అన్న వారిని తన్ని తరిమేశారు. ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వాన్ని 93 శాతం స్ట్రైక్ రేట్ తో గెలిపించుకున్నారు. అమరావతి, పోలవరం పనులు ప్రారంభించుకున్నాం. గుంతల మయమైన రోడ్లను అభివృద్ధి చేసుకున్నాం. గ్రామ గ్రామానా సిమెంటు రోడ్లు నిర్మించుకున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. హామీ మేరకు ఏప్రిల్ నుండే అమలు చేస్తూ రూ.4000 చొప్పున అందిస్తున్నాం. మూడు గ్యాస్ సిలిండర్ల హామీని అమలు చేశాం. భూముల్ని దోచుకోవడానికి జగన్ రెడ్డి చేసిన కుట్రల్ని భగ్నం చేసి.. భూ భక్షక చట్టాన్ని రద్దు చేశాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు పథకాలను త్వరలోనే అమలు చేయబోతున్నాం. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలనే లక్ష్యం నిర్దేశించుకున్నాం. కేంద్రం నుండి మూడు విడతల్లో రూ.6000 వస్తే, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.14వేలు ఇవ్వబోతున్నాం. ప్రజాస్వామ్య బద్దంగా నడచుకుంటున్న ప్రభుత్వంపై జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు. కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇందుకు రోడ్డు ప్రమాదాన్ని కూడా తెలుగుదేశం పార్టీకి ఆపాదించేందుకు ప్రయత్నించి భంగపడ్డాడు. మరోవైపు వక్ఫ్ బిల్లు విషయంలో డబుల్ గేమ్ ఆడాడు. లోక్ సభలో బిల్లును వ్యతిరేకించి, రాజ్యసభలో మద్దతిచ్చాడు. ఏపీలో బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు మాట్లాడాడు. జగన్ రెడ్డి కుట్రలన్నింటినీ ప్రజలకు తెలియజేయాలి. 2024 ఎన్నికల్లో గెలవడం కాదు మరో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా మాత్రమే అభివృద్ధిని సాకారం చేసుకోగలం. విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారు. అమరావతి పునఃప్రారంభ పనులకు వచ్చినపుడు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. మళ్లీ జూన్ 21న యోగా డే వేడుకలు, శ్రీశైలంలో అభివృద్ధి పనులకు రాబోతున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లాలి.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. మన కష్టంతో తెచ్చుకున్న బందరు పోర్టును 2026లో ప్రారంభించుకోబోతున్నాం. ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని పూర్తి చేయనున్నాం. ఇప్పటికే ఉగాది నాడు టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించాం. మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నాం. ఎంఎస్ఎంఈ పార్కుల్ని ఏర్పాటు చేసి మన బందరు పిల్లలకు స్వయం ఉపాధి కల్పిస్తాను. ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం కూడా ప్రణాళికలు రచిస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలను కూడా లబ్దిదారులకు అందిస్తున్నాం. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందిస్తాం. సాధారణ మరణాలకు కూడా రూ.5000 వరకు ఆర్థిక సాయం అందిస్తున్నాం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ 50 డివిజన్లను, 39 గ్రామ పంచాయతీలను ఏకపక్షంగా గెలిచేలా కార్యకర్తలు పని చేయాలి. పొత్తులో ఏ డివిజన్ ఏ పార్టీ అభ్యర్థికి కేటాయించినా.. అందరూ కలిసి పని చేయాలి. గెలిపించుకోవాలి. మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి చేయాలనుకున్నా.. వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్న మహానాడుకు మచిలీపట్నం నుండి తరలి రావాలి. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కూడా భాగస్వాములు కావాలి. జూన్ 6, 7, 8 తేదీల్లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మచిలీపట్నంలో మసులా బీచ్ ఫెస్ట్ 2025 ఏర్పాటు చేస్తున్నాం. మచిలీపట్నాన్ని పర్యాటక రంగంలో అగ్రస్థానంలో నిలిపేలా మసులా బీచ్ ఫెస్ట్ నిర్వహిస్తున్నాం.

మనం అధికారంలో ఉన్నపుడు నీతి నిజాయితీతో అడుగులు వేసినపుడు మాత్రమే ప్రజలకు సేవ చేసే అవకాశం మరళా మరళా వస్తుంది. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా ఒకే నినాదంతో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం

**సీతారాంపురం పెన్ పవర్-మే 21**

మండల కేంద్రంలోని జాతీయ ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో శ్యామల ఆధ్వర్యంలో బుధవారం ఉపాధి సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కోరిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించి పనులకు తగ్గట్టు కూలీలు అందించాలన్నారు. సిబ్బంది ఆలస్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఏ లు మురళి, రంగనాథ్, ఫీల్డ్ అసిస్టెంట్లు కొత్త జగదీష్, బుజ్జి, ప్రసాద్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు

## సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.







**వెంకటాచలం, (పెన్ పవర్) మే 21**

నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ లో జిల్లా మహానాడు ఏర్పాట్ల పరిశీలించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. సోమిరెడ్డి మాట్లాడుతూ.... మే 27, 28, 29 తేదీల్లో కడపలో చరిత్రలో నిలిచిపోయేలా తెలుగుదేశం పార్టీ పెద్దపండగ మహానాడు జరగనుంది. పార్టీకి సంబంధించిన కీలక నిర్ణయాలపై మహానాడులో తీర్మానాలు జరుగుతాయి. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాలన కూడా నూతన ఒరవడిలో సాగబోతోంది. వైసీపీ పాలనలో గత ఐదేళ్లు జరిగిన విధ్వంసంతో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయి. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో వ్యవస్థలన్నింటిని గాడిలో పెడుతోంది. పాలన మరింత జనరంజకంగా సాగేందుకు మహానాడులో తీర్మానాలు, నిర్ణయాలు జరగబోతున్నాయి. ఎల్లుండి నెల్లూరులో జిల్లా మహానాడును ఘనంగా జరుపుకోబోతున్నాం. జిల్లా మహానాడు ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువజన భానుడు మన రాజీవుడు...

## రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్.

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 21 :**

చిలకలూరిపేట : ప్రపంచంలో ఏ దేశంలో లేని యువ శక్తి భారతదేశంలో ఉందని, దేశ భవిష్యత్తు యువత భవిత మీదే ఆధారపడి ఉందని గ్రహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితాలలో శాశ్వత వెలుగులు నింపిన యువజన భానుడు మన రాజీవుడని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్ అన్నారు. భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు చూపించడం కోసం కృషిచేసిన రాజనీతిజ్ఞుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ గారి వర్ధంతి కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు రాజీవ్ గాంధి చిత్రపటానికి పూలు, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అద్దంకి అనిల్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి దేశ ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తే నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన కాలంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా యువత భవితను నిర్వీర్యం చేశారని విమర్శించారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పిన్న వయసులో ప్రధానమంత్రిగా ఎన్నికై మిన్నగా పరిపాలన సాగించిన పాలనా దక్షుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ పూజ్య బాపూజీ కలలుగన్న సంపూర్ణ గ్రామ స్వరాజ్య సాధన కోసం జవహర్ రోజ్గార్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఢిల్లీ నుంచి నేరుగా ప్రతి పల్లె కి నిధులు ఇచ్చి గ్రామాభివృద్ధికి బాటలు వేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాగి మల్లికార్జునరావు, కాటూరి కోటేశ్వరరావు ఎప్పాల అంజిరెడ్డి తాళ్లూరి నాగేశ్వరరావు రెడ్డెం నర్సిరెడ్డి నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ ఎడ్లపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాగి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాలకు చెందిన నాయకులు కారు చోల స్వప్న కుమార్, షేక్ బాజీ, షేక్ మహమ్మద్ రఫీ, సుంకర హరిబాబు, దాసరి శ్యాంబాబు, మిరియాల వెంకటరత్నం, దావల మరియదాసు, ఎరసాని కోటేశ్వరరావు, షేక్ దాదాసాహెబ్, షేక్ మస్తాన్ వలి, కోవూరు రాజా, జొన్నల రాజశేఖర్ రెడ్డి, కుంచాల ఆంజనేయులు, జి గోపి, అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు, ఉప్పాల బాబు, పెదలంక వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి కోటయ్య, షేక్ వలి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్యకర్తలు ఎంత ఓర్పుతో ఉంటే

# అంత ప్రతిఫలం పొందుతారు

**తెలుగుజాతికి, తెలుగుదేశానికి మహానాడే పెద్దపండుగ.**

**రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం తర్వాత చంద్రబాబు ఆలోచన టీడీపీ కార్యకర్తలే.**

**ప్రభుత్వ పనితీరు, పథకాల అమలుపై వైసీపీ దుష్ప్రచారాన్ని టీడీపీ శ్రేణులు ధీటుగా తిప్పికొట్టాలి**

**పల్నాడు జిల్లా మహానాడులో మాజీమంత్రి ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 21 :**

తెలుగుజాతికి, తెలుగుదేశం పార్టీకి మహానాడు కార్యక్రమమే పెద్దపండుగని, తెలుగుదేశం పార్టీ పేరుప్రఖ్యాతులు కొనసాగించడంతో పాటు, పార్టీ విధివిధానాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమంపై చర్చించే ప్రధాన వేదిక మహానాడు అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నరసరావుపేటలోని టౌన్ హాల్లో జరిగిన పల్నాడు జిల్లా స్థాయి మహానాడులో పార్టీ ప్రధాన నాయకులు, శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి సంక్షేమంతో పాటు కార్యకర్తలకు మేలుచేయాలన్న ఆలోచన కూడా ముఖ్యమంత్రికి ఉందని, వారి రుణం ఎలా తీర్చుకోవాలనే దానిపైనే ఆయన తపనపడుతుంటారన్న ప్రత్తిపాటి, అప్పటివరకు టీడీపీ శ్రేణులు సంయమనం, ఓర్పుతో వ్యవహరించాలన్నారు. మీరు, మేము ఎవరైనా ఎంత ఓర్పుతో ఉంటే ప్రతిఫలం అంతగొప్పగా ఉంటుందన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో అందరం ఇబ్బందులు పడినవాళ్లమేననే వాస్తవం గ్రహించాలన్నారు. గత ప్రభుత్వ తప్పుల్ని సరిచేస్తూ రాష్ట్రాన్ని ఎలాగైతే గట్టెక్కిస్తున్నారో, అదేవిధంగా భవిష్యత్ లో కార్యకర్తల కష్టానికి కూడా అధినాయకత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యకర్తల మనసుల్లో ఏముందో మాతో పాటు, అధినాయకత్వానికి కూడా బాగా తెలుసునన్నారు.

**ప్రభుత్వ పనితీరు, పథకాలపై వైసీపీ దుష్ప్రచారాన్ని కార్యకర్తలు సమర్థవంతంగా తిప్పికొట్టాలి**





సూపర్-6 పథకాలన్నీ ప్రభుత్వం కచ్చితంగా అమలుచేస్తుందని, పథకాల అమలుతో పాటు, ప్రభుత్వ పనితీరుపై వైసీపీ దుష్ప్రచారాన్ని కార్యకర్తలు ఎంతో ధీటుగా సమర్థవంతంగా తిప్పికొట్టాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా నిమిషం సమయం వృథా చేయకుండా, రాష్ట్రం.. ప్రజలకోసం ఎంతో కష్టపడుతున్నారని, ఈ సందర్భంలో మూడుపార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అందరం కలిసి ఉంటేనే చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే నంబర్-1 గా నిలుస్తుందన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తయితే వెనుకబాటు ప్రాంతమైన పల్నాడు రూపురేఖలే మారిపోతాయన్న ప్రత్తిపాటి, గతంలో కోడెల శివప్రసాదరావు స్పీకర్ గా ఉన్నప్పుడు గోదావరి, కృష్ణా-పెన్నా అనుసంధానంలో భాగంగా నకరికల్లులో రూ. 6వేలకోట్ల పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఎంపీ కృష్ణదేవరాయలు పల్నాడు జిల్లాకు తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. నరసరావుపేటలో జరిగిన జిల్లా మహానాడులో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ జీ.వీ.ఆంజనేయులు, గురజాల, మాచర్ల, పెదకూరపాడు శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, భాష్యం ప్రవీణ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 26న జేవీవీ మండల సమావేశం

**సీతారాంపురం పెన్ పవర్-మే 21**

స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు జన విజ్ఞాన వేదిక మండల సమావేశాన్ని నిర్వహించినట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు గాజులపల్లి రామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులు జెవివి జిల్లా బాధ్యులు శ్రీనివాసులు రెడ్డి చక్రపాణి దస్తగిరి అహ్మదులు హాజరై మండల కమిటీ ఎన్నికను నిర్వహిస్తానన్నారు.

# విద్యార్థిని సన్మానించిన

# మాజీ ఎమ్మెల్యే

**వేటపాలెం,పెన్ పవర్,మే 21**

చీరాల గౌతమి కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో స్టేట్ సెకండ్ ర్యాంక్, జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన గీతికను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అభినందించారు. గాయత్రి బిల్డర్స్ అధినేత వెంకటశివకుమార్ కుమార్తెకు 470 మార్కులకు 467 సాధించిన సందర్భంగా బుధవారం వేటపాలెం మండలం పందిళ్ళపల్లిలో వారి నివాసానికి వెళ్లి బాలికకు మెమెంటో, నగదు బహుమతి అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆమంచితో పాటు సీనియర్ నాయకులు కోనంకి నాగయ్య, డి కె మాస్టర్, మాజీ సర్పంచ్ పి. మోహన కుమారి, వోలుకుల మోహన్ రావు, బండ్ల బాబు, యారాసు అరుణ్ బాబు, కుర్మా రాహుల్జీ, నాసిక జగన్,గౌరాబత్తుని సాయి, గౌరాబత్తుని బాబురావు, గుత్తి సదాశివం, దేవన గంగాధర్ రావు, కొలుకుల రామాంజనేయులు, పిచ్చుక భార్గవ్,కర్ణ పోలయ్య, దోగుపర్తి రాజేష్, పృథ్వి ఉదయ్ కుమార్, పెరిసేట్ల శ్రీమన్నారాయణ , గౌరా బత్తుని బుల్లియ్య, గుంటూరు శ్రీనివాస రావు, యూత్ బాబు, చింతా రత్నం,తలతోటి డేవిడ్ పాల్గొన్నారు.





# కొమరోలు మండలంలోని ఆరు గ్రామపంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూళ్లు





**ఆరు పంచాయతీల కార్యదర్శులకు అభినందనలు.**
**గ్రామ పంచాయతీలలో అన్ని రకాల పన్నులను స్వర్ణ పంచాయతీ యాప్ ల ద్వారానే చెల్లించాలి.**
**ప్రజల నుంచి నగదు రూపంలో పన్నుల మొత్తం తీసుకోరాదు.**
**శానిటేషన్ ,నీటి సరఫరాకు ప్రార్ధనత ఇవ్వాలి.**
**ప్రధాన రోడ్డు ఇరువైపుల పేడ దిబ్బలు ఉండరాదు.**
**స్వర్ణగ్రామపంచాయతీలలోని గృహాలను అన్నింటిని ఆన్లైన్లో పొందుపరచాలి**
**మార్కాపురం డివిజనల్ పంచాయతీ అధికారి విజయభాస్కర్ రెడ్డి.**

**కొమరోలు పెన్ పవర్ మే 22.**

కొమరోలు మండలంలోని ఆరు గ్రామపంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేశారని మార్కాపురం డివిజనల్ పంచాయతీ అధికారి మల్లవరపు విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కొమరోలు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఇంటి పన్నుల వసూళ్లు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, కొమరోలు మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిల్లో బాదినేనిపల్లి, ఎడమ కళ్ళు, ముక్తాపురం, పుల్లారెడ్డి పల్లె, సూరవారిపల్లె, రెడ్డిచర్ల, గ్రామపంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేశారని అంటూ సదరు ఆరు పంచాయతీల కార్యదర్శులను, సిబ్బందిని ఆయన అభినందించారు. మిగిలిన గ్రామ పంచాయతీలలో కూడా ఈ ఏడాది ఆగస్టు నాటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆయన కోరారు. మండలంలో సగటున 67% ఇంటి పన్నులు వసూలు అయ్యాయన్నారు. ఇంటి పన్నులు తదితరు అన్ని రకాల పన్నులను ప్రజలు స్వర్ణ యాప్ క్యూఆర్ కోడ్ ద్వారానే చెల్లించాలన్నారు .పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది ప్రజల నుంచి నగదు రూపంలో పన్నుల మొత్తాలను తీసుకురాదని ఆయన పేర్కొన్నారు. వసూలు చేస్తున్న ఇంటి పనులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖజానాకు చెల్లించాలని డి ఎల్ పి ఓ పంచాయతీ కార్యదర్శుల సూచించారు. కొత్తగా నిర్మించుకున్న గృహాలకు డోర్ నెంబర్లు వేయించాలన్నారు. గ్రామపంచాయతీలో రికార్డుల్లో ఉన్న ఇంటి నెంబర్లకు, ఆధార్ కార్డులలో ఉన్న ఇంటి నెంబర్లకు తేడాలు ఉన్నందువల్ల ఇంటి పన్నుల చెల్లింపులకు కొంత ఇబ్బందులు జరుగుతున్నట్లుగా పాత్రికేయులు ఆయనకు తెలియజేయగా ,వాటిని పరిశీలించి శాశ్వతమైన ఇంటి నంబర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కొమరోలు గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సురేష్ కుమార్ కు ఇంటి పన్నులు చెల్లించి పొందిన రసీదులను ప్రస్తుతం పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు తిరస్కరిస్తున్నందువల్ల ప్రజలు బకాయిలతో సహా ఇంటి పనులు చెల్లించవలసి వస్తున్నదని, దీనితో గృహ యజమానులు ఆర్థిక ఇబ్బందుల గురవుతున్నారని డి ఎల్ పి ఓ కు వివరించగా, గతంలో మంజూరు చేసిన ఇంటి పన్నుల రసీదులకు సంబంధించిన రికార్డులు కార్యాలయంలో లేవని, అందువలన సదరు బిల్లులు నకిలీ బిల్లులుగా గుర్తించవలసి వస్తున్నదని అంటూ నకిలీ బిల్లులు ఇచ్చి ఇంటి పన్నులు వసూలు చేసిన అప్పటి కార్యదర్శిపై గృహ యజమానులు పోలీస్ కేసు నమోదు చేయాలన్నారు .తాను కూడా అప్పటి పంచాయతీ కార్యదర్శిని పిలిపించి విచారణ చేస్తానని ఆయన గృహ యజమానులకు హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీలలో శానిటేషన్, నీటి సరఫరాకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ,15 ఆర్థిక సంఘం నిధులలో 50% శానిటేషన్ ఖర్చులకు వినియోగించాలన్నారు. ప్రతి 1,000 మందికి లేదా 250 కుటుంబాలకు ఒక గ్రీన్ అంబాసిడర్ తప్పనిసరిగా ఉండాలని ,ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పంచాయతీ కార్యదర్శులను కోరారు .ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు అంచులలో గల పేడదిబ్బలను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, తాను మార్కాపురం నుంచి కొమరోలు కు వస్తున్న ప్రధాన రోడ్డులోని హస్నాపురం, తాటిచెర్ల మోటు గ్రామాల పరిధిలోని రోడ్డు అంచులలో పేడదిబ్బలను గమనించానని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల ప్రక్కన గల మురుగు కాలువలోని నీరు ముందుకు సాగేందుకు వీలు లేక నిల్వ ఉంటున్నదని, దీనితో విద్యార్థులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారని అంతేగాక మురుగునీరు తాగునీరు పైపులలోనికి వెళుతున్నదని డి ఎల్ పి ఓ కు వివరించారు. అందుకు స్పందించిన ఆయన వెంటనే మురుగు కాలువ నీరు ప్రధాన మురుగు కాలువ ద్వారా ప్రవహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్యను ఆదేశించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య, కొమరోలు గ్రామ సచివాలయం2 కార్యదర్శి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా కురిసిన అకాల వర్షం

**ఇబ్బందులు పడ్డ చిరు వ్యాపారులు.**
**కొంతసేపు విద్యుత్ సరఫరా కు అంతరాయం.**
**చిమ్మ చీకటిలో వీధులు.**
**అసౌకర్యానికి గురి అయిన ప్రజలు.**



**కొమరోలు పెన్ పవర్ మే 22**

కొమరోలు మండలంలో బుధవారం సాయంత్రం కొద్దిసేపు ఆకస్మికంగా అకాల వర్షం కురిసింది. సాయంత్రం ఐదు గంటల వరకు నిర్మలంగా ఉన్న ఆకాశం ఆరు గంటల సమయంలో నల్లటి కారు మేఘాలతో నిండిపోయింది. కుంభవృష్టి కురుస్తుందా అన్నట్లుగా వాతావరణం మారిపోయింది. అయితే ఎలాంటి ఉరుములు, మెరుపులు, పెనుగాలులు లేకుండా 20 నిమిషాల పాటు ఆకస్మికంగా ఒక మోస్తరు వర్షం కురిసింది. దీనితో వీధులు జలమయమయ్యాయి. స్టేట్ బ్యాంకు వద్ద ,ఇస్లాంపేటలోని పెద్ద మసీదు సమీపంలోని నాలుగు రోడ్ల కూడలి తదితర ప్రాంతాలలో సిమెంట్ రోడ్లపై నీరు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు కొంత అంతరాయం కలిగించింది. ఎలాంటి వర్షసూచన లేకుండా ఆకస్మికంగా ఒక మోస్తరు వర్షం కురవడంతో రోడ్ల అంచుల్లో తోపుడు బండ్లపై పండ్లు, పూలు, కూరగాయలు తదితర వస్తువులు పెట్టుకొని వ్యాపారాలు సాగించుకుంటున్న చిరు వ్యాపారులు దుకాణాల ముందు వస్తు సామాగ్రి ఏర్పాటు చేసుకున్న పెద్ద వ్యాపారులు సైతం అకాల వర్షానికి తలడిల్లిపోయారు. తమ వస్తు సామాగ్రిని రక్షించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక వర్షం కురిసేంతవరకు కొనసాగిన విద్యుత్ సరఫరా వర్షం పూర్తిగా ఆగిన తర్వాత దాదాపు అరగంటకు పైగా నిలిచిపోయింది. దీనితో వీధులు చిమ్మ చీకటిలో అంధకారంలో ఉండిపోవలసి వచ్చింది . ఆ సందర్భంగా ప్రజలు కొంత అసౌకర్యానికి గురయ్యారు. ఆ తర్వాత విద్యుత్ సరఫరా కొనసాగింది. దీనితో ప్రజలు ఊరట చెందారు.

# దేవాలయాలలో రాజకీయాలు తగదు

**అంకమ్మ తల్లి ఆలయంలో**
**శాశ్విత రూముల నిర్ణయం వెనక్కి తీసుకోవాలి**
**అంకమ్మ తల్లి భక్తుల మనోభావాలను దెబ్బ తీయొద్దు**
**శాశ్విత రూముల టెండర్లను అడ్డుకుంటాం**
**ఆమ్ ఆద్మీ నేత నేతి మహేశ్వరరావు**

**కందుకూరు పెన్ పవర్, మే 21:**



దేశ మూల సంస్కృతికి ప్రాణం పోస్తున్న గ్రామ దేవతలకు సంబంధించిన దేవాలయాలలో ఆచార్య వ్యవహారాలలో కూడా ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం మంచి పద్ధతి కాదని ఆమ్ ఆద్మీ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు అన్నారు. కందుకూరు పట్టణంలోని అంకమ్మ గుడి తాలూకా వ్యవహారంలో గత ప్రభుత్వం వెళుతున్న ఒంటెద్దు పోకడలపై ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వర రావు బుధవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భక్తుల పూజారుల ఆలయ ధర్మకర్తల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా అమ్మవారి విగ్రహాలను మార్చాలనుకున్న అంశం మీద హైకోర్టు న్యాయవాది జై భీమ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ తో పిల్ వేయించడం జరిగింది అని ఆరోజు కూడా అధికారులు తిమ్మని బిమ్మి చేసి ప్రభుత్వం కేసు గెలిచేలా చేసి భక్తుల మనోభావాలకు విరుద్ధంగా అమ్మవారి విగ్రహాలను మార్చడం జరిగింది అని అన్నారు. అంకమ్మ తల్లి కందుకూరు గ్రామ దేవత దేశ మూల సంస్కృతి ప్రకారం గ్రామ దేవత అమ్మ దేవతలను పూజించే సంస్కృతి అనాధ నుంచి ఉంది అని అన్నారు. అలాంటి సంస్కృతి విషయంలో కూడా రాజకీయాలు చేయడం దుర్మార్గమని మాట్లాడారు.గ్రామ దేవతలకు సంబంధించిన ఆలయాలు గ్రామ పరిధిలోని ఉంటాయి కానీ ఎండోమెంట్ కిందకు వచ్చిన దాఖలాలు ఎక్కడ ఉండవు కందుకూరులో గ్రామ దేవతకు సంబంధించిన ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకువచ్చి గ్రామ సంప్రదాయాలను సంస్కృతిని గౌరవించకుండా ఏకపక్షంగా వెళ్లే విధానం జరుగుతుండడం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఖాళీ స్థలాన్ని శాశ్వత నిర్మాణాల కోసం అంటూ టెండర్లు పిలవడం ఈ మొత్తం ప్రక్రియ గోప్యంగా ఉంచి కోర్టులకు సెలవులు ఉన్న సమయంలో టెండర్లు పిలుస్తున్నామని ప్రకటన ఇవ్వడం అంటే కోర్టులకు కూడా వెళ్ళటానికి అవకాశం లేని విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంకమ్మ తల్లి భక్తుల మనోభావాలతో ఆడుకోవడమే అని అన్నారు. అమ్మవారి ప్రాంగణంలో ఉన్న ఖాళీ స్థలంలో శాశ్వత నిర్మాణాలు జరిగితే కందుకూరు అంకమ్మ గుడి కి సంబంధించిన తిరునాళ్లు జరపటం కష్టతరమైన పరిస్థితులు ఉంటాయి. కాబట్టి ఈ టెండర్ల ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మినుకు మినుకు మంటున్న దేశ మూల సంస్కృతి కి ఆనవాళ్లుగా నిలిచిన గ్రామ దేవతల విషయంలో కూడా ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం అంటే దేశ మూల సంస్కృతిని అవమానించడమే గా భావించి కుల మతాలకతీతంగా కందుకూరు ప్రాంత ప్రజలందరూ కూడా ఈ టెండర్ల ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేయాలి అని అన్నారు. ఇప్పటికైనా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఈ టెండర్ల ప్రక్రియ మీద పున: పరిశీలన చేసి మన దేశ మూల సంస్కృతిక ఆనవాళ్లుగా నిలిచిన గ్రామ దేవతలకు సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని కోరారు. ఒకవేళ ఈ ప్రభుత్వం మొండిగా ముందుకెళ్తే 24వ తారీఖున జరగబోయే టెండర్లను అన్ని పక్షాలతో కలిపి అడ్డుకొని తీరుతామని మీడియాకు మహేశ్వరరావు తెలిపారు.

# అంతర్జాతీయ యోగ మాసోత్సవ కార్యక్రమంలో కమిషనర్ పీ. శ్రీహరిబాబు







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 21**

చిలకలూరిపేట : కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు పురపాలక సంఘం నందు అంతర్జాతీయ యోగ మాసోత్సవ కార్యక్రమం మే 21 నుండి జూన్21వరకునిర్వహించనున్నారు.ఇందులో భాగంగాపురపాలక సంఘ కార్యాలయంలో ఉన్న మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మొదటిరోజు జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరిబాబు మాట్లాడుతూ యోగ యొక్క ప్రయోజనాలు చాలా ఉన్నాయి అని, శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును మెరుగుపరుస్తాయనీ పేర్కొన్నారు. యోగా యొక్క సాధారణ అభ్యాసం బలం, వశ్యత మరియు సమతుల్యతను మెరుగుపరుస్తుంది, రక్తపోటును తగ్గిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు మానసిక స్పష్టతను పెంచుతుందనీ తెలిపారు. క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల శారీరక బలం మరియు సమతుల్యత ఆరోగ్యంమెరుగుపడతాయి అని తెలియజేశారు.

# చంద్రన్న పాలనలో సంక్షేమం అభివృద్ధి

**కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.. ఏరిక్షన్ బాబు**
**జమహానాడును ప్రతి కార్యకర్త జయప్రదం చేయాలని పిలుపు**








**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ మే 21**

తెలుగుదేశం పార్టీ అంటే ప్రజలకు మంచి పాలన అనే నమ్మకమని, చంద్రన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందరికి అందుతాయని నియోజకవర్గ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ అన్నారు.బుధవారం నియాజక వర్గ ఇంచార్జి గుడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో అట్టహాసంగా మినిమహనాడు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పార్టీ కార్యాలయంవరకు ర్యాలీ నిర్వహించి టీడీపీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, నియజకవర్గ ఇంచార్జి గుడూరి ఏరిక్షన్ బాబు లు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో అవినీతి రాజ్యం ఏలిందని, ప్రజలకు పథకాల పేరిట గత ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ జెండా అంటేనే ఓ భరోసా అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని అందుకే ప్రజలు చంద్రన్నను ముఖ్యమంత్రి ని చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఇదేళ్ల అభివృద్ధిరాష్ట్రంలో జరిగిందని, మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టనుందని అన్నారు. పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు తగిన హోదా,గౌరవం దక్కుతుందని, పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేయాలని అన్నారు. అనంతరం నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తలతో చర్చించి. అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విశాఖలో కార్మికుల సమ్మెకు మద్దతుగానే షర్మిల నిరాహార దీక్ష



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, మే 21 :వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకంగా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.స్టీల్ ప్లాంట్ లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతో పాటు ఇతర డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని ఈ సందర్భంగా షర్మిల డి మాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్టు తెలిపారు. ఋ ధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారం భించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని స మ్మె చేస్తున్న కార్మికులకు ఆమె మద్దతు తెలిపా రు. 2021లో నాటి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకోగా.. అప్పటి నుంచి వైఎస్ షర్మిల దీక్ష చేస్తూనే ఉన్నారు. మే 6వ తేదీన ఒక్కరోజు నిరాహార దీక్ష చేసిన షర్మి.. బీజేపీ హయాంలో స్టీల్ ప్లాంట్ కు కష్టాలు వచ్చాయని విమర్శిం చారు. అదానీకి మేలు చేయాలని స్టీల్ ప్లాంట్ ను చంపేస్తున్నారని ఆమె ఆరోపించారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని షర్మిల గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ప్లాంట్లో 34 వేల మంది ఉద్యోగులు ఉంటే.11 సంవత్సరాల్లో కారణం లేకుండా అనేకమందిని తొలగించారని ఆరోపించారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్లో 20 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారన్నారు.

## యోగా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ




గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 21: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు ఒక నెలపాటు యోగ సంబంధిత కార్యక్రమాలు కొనసాగుతాయని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివరించారు.యోగ వలన కలిగే ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, కూటమి నాయకులు గొర్లె వీర వెంకట్, ముక్కలి రమేష్, కో ఆప్షన్ సభ్యులు దావూద్, జీకే వీధి పీహెచ్సీ డాక్టర్ వినయ్,ఎంపీడీవో కార్యనిర్వాహక అధికారి ఇమ్మానియేల్, పంచాయతీ సెక్రటరీలు, పలు పాఠశాలల పీఈటీలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీ.వీ.ఎం.సీ కమీషనర్ ను తక్షణమే భర్తీ చేయాలి.

- వందల కోట్ల అక్రమ టిడిఆర్ లు రద్దు చెయ్యాలి



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 21 :రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కి జీవీఎంసీ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వినతి జీవీఎంసీ కమీషనర్ ను వెంటనే నియమించాలి వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన వందల కోట్ల అక్రమ టిడిఆర్ లు రద్దు చెయ్యాలి నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న జీవీఎంసీ లో మున్సిపల్ కమిషనర్ పదవిని త్వరగా నియ మించాలి జీవీఎంసీ ఆంధ్ర రాష్ట్రంలో అతిపెద్ద కార్పొ రేషన్ అని మరియు కార్య నిర్వాహక అధికారిగా జీవీఎంసీ కమిషనర్ వివిధ విధులకు హాజరు కావాల్సి వుంది మరియు మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం చట్టబద్ధమైన మరి యు చట్టబద్ధం కాని బహుళ విధులను నిర్వహించాల్సి వుంది రోజువారీ పరిపాలన ను నిర్వహించడం మరియు రోజువారీ పాలన ధ్యం,పౌర సౌకర్యాల పనులు మరియు ప్రధాన ప్రాజెక్టు పనులను పర్యవేక్షించాలిసివుంది విశాఖపట్నం చరిత్రలో ఎప్పుడూ జరగని విధం గా కొత్త సంకీర్ణ ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్ నియామకం లేకుండా ఇంత పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ను ఎలా నడుపుతుందో అని విశాఖ ప్రజలు భావి స్తున్నారు ప్రభుత్వంలో మార్పు జరిగినప్పటికీ రాష్ట్ర పరిపాలనలో ఎటువంటి మార్పు లేదని కూడా వారు భావిస్తు వారి న్నారు కార్పొరేషన్ లో ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్ను నియ మించకపోవడం ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజా ప్రతి నిధులందరినీ అగౌరవపరిచి నట్లుగా వుంది అంతే కాకుండా కమిషనర్ పదవిని ఎక్కువ కాలం ఖాళీగా ఉంచ డం సముచితం కాదు మరియు అలాంటి చర్య ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బ తీస్తుంది మధు రవాడ బక్కన్నపాలెం రోడ్ లో రెవెన్యూపాలెం సర్వే నెం:2బి లో గత వైసీపీ ప్రభుత్వం లో మంజూరు చేసిన రెండు వందల ఎనిమిది కోట్ల అక్రమ టిడి ఆర్ ని రద్దు చెయ్యాలి

## అధైర్య పడవద్దు అన్ని విధాలా అండగా ఉంటాం.

- చినగుడబ అగ్నిబాధితులను పరామర్శించిన కురుపాం ఎమ్మెల్యే



కురుపాం/గరుగుబిల్లి, పెన్ పవర్, మే-21, గరుగుబిల్లి మండలంలోని చినగుడబ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పెంకిటిళ్ళు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ , కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం గ్రామానికి చెందిన ఎం. కళావతి, సరస్వతి, భాస్కరరావుల ఇళ్ళను పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులకు బియ్యం, చీరలు, 15000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వపరంగా సహాయం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఆమె వెంట గరుగుబిల్లి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్.



విశాఖ దక్షిణం పెన్ పవర్, మే 21 : భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాల మేరకు 2025 జూన్ 21వ తేదీన విశాఖ నగరం వేది కగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు యోగాంధ్ర 2025 పేరున మే 21 నుండి 2025 జూన్ 21వ తేదీ వరకు విశాఖ నగరంలో యోగా కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో .. 2025 మే 21వ తేదీ బుధవారం ఆర్కే బీచ్ సమీపంలో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల బహిరంగ ప్రాంగణంలో యోగాం ధ్ర కార్యక్రమాలు లాంఛనంగా ప్రారంభమయ్యా యి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని ప్రభుత్వ విప్ ,విశాఖ ట్నం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పీజీవీఆర్ నాయుడు, మండలి శాసనసభ్యులు వేపాడ చిరంజీవిరావు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్, చైర్మన్ యోగాంధ్ర 20 25 ఎమ్ ఎన్ . హరేంధిర ప్రసాద్,విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి, ఇతర జిల్లా అధికారులతో కలిసి మేయర్ యోగా క్రియలను చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు.

## విశాఖకు ప్రపంచ పటంలో చెరిగిపోని ముద్ర సొంతం






- విశాఖ మహా నగరం ప్రాశస్త్యాన్ని, రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో విప్ లు చిరంజీవి రావు, గణబాబు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- భాగస్వామ్యమైన నగర మేయర్ పీలా శ్రీనివాస్, సీపీ, జేసీ, డీఆర్వో ఇతర అధికారులు, యోగా శిక్షకులు

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మే 21 :అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన గుర్తింపు కలిగిన విశాఖ మహా నగరం ప్రాశస్త్యాన్ని, విశిష్ట తను, ఖ్యాతిని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అందరం కలిసి కట్టుగా నిర్వహిద్దామని, విజయవంతం చేద్దా మని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ వద్ద జరిగిన యోగాంధ్ర నెలవారీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీ విరావు, గణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హ రేంధిర ప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాస్, జేసీ మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవాని శంకర్, ఇతర అధికారులు భాగస్వామ్యమై యోగా విశిష్టతను, ఆవశ్యకతను తెలుపుతూ వివిధ ఆసనాలు వేశారు. దీనిలో భాగంగా ముందుగా అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తమ సందేశాలను అందించారు. అట్టహాసంగా జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో చిన్నారులు వేసిన ఆసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విశాఖ వేదికగా ఈ వేడుక జరగటం గర్వకా రణం ఎమ్మెల్సీ చిరంజీవిరావు,విశాఖపట్టణం వేదికగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగటం మనందరికీ గర్వకారణమని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. 2015 నుంచి యోగాను అంతర్జాతీయ దినో త్సవంగా సుమారు 177 దేశాలు జరుపుకుంటు న్నాయని, మద్దతు ఇస్తున్నాయని గుర్తు చేశా రు. యోగా ఎన్నో మానసిక రుగ్మతలకు, సమ స్యలకు విరుగుడులాంటిదని, అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడానికి దోహదపడుతుం దని అన్నారు. దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జూన్ 21న జరిగే ఈ మహోత్తర కార్యక్రమాన్ని మనమంత కలిసికట్టుగా నిర్వ హించి విజయవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ఈ విజయం ఒక్క విశాఖకు, రాష్ట్రానికే కాదు దేశానికి ప్రపంచ స్థాయి రికార్డును అంది స్తుందని పేర్కొన్నారు.విశాఖకు ప్రపంచ పటంలో చెరిగిపోని ముద్ర సొంతం గణబాబు,ప్రపంచ నగరాల్లో విశాఖకు ఇప్పటికే ప్రత్యేక స్థానం ఉం దని, జూన్ 21న జరగబోయే వేడుకల ద్వారా ప్రపంచ పటంలో ఈ నగరానికి చెరిగిపోని ముద్ర సొంతమవుతుందని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజూ యోగా చేస్తారని, అందుకే వారు ఆరోగ్యంగా ఉంటున్నారని, ఉదయం నుంచి రాత్రి ఉత్సా హంగా ఉంటారని, ప్రజలందరూ కూడా ఈ ప్రక్రియను అనుసరించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అంతర్జాతీయ యోగా వేడుకలకు విశాఖను వేదికగా చేసిన అందరికీ ధన్యవా దాలు తెలుపుకుంటున్నానని గణబాబు అన్నా రు.అందరినీ భాగస్వామ్యం చేస్తూ నెల రోజులు పాటు యోగా వేడుకలు జిల్లా కలెక్టర్ వేడుకను రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు అందరినీ సిద్ధం చేస్తున్నాము, దీనిలో భాగంగా టీఓటీల కు, వారి ద్వారా మిగిలిన వారికి యోగా శిక్షణ లు అందించేందుకు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా సర్టిఫికేట్లు అందజేసేందుకు, తదుపరి ప్రక్రియలు నిర్వహించేందుకు ప్రణాళి కలు తయారు చేశామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కా వాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజ యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ప్ర జలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో రికార్డును సొంతం చేసుకోగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్ లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు.. జల యోగా, అంధులకు నిర్వహించే యోగా వంటి ప్రక్రియలు నిర్వహి స్తామని, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు.షెడ్యూల్ ఇలా.మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు మాసోత్సవాలు జరుగుతాయని, జూన్ 21న ప్రధాన కార్యక్రమం జరుగుతుందని, దానిలో దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రముఖులు భాగస్వామ్యం అవుతారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందిని, ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో సుమారు 5 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాగర తీరంలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి, భోగాపురం మీదుగా శ్రీకాకుళం వరకు వేడుక సాగుతుందని వివరించారు. మే 21 నుంచి జూన్ 15 వరకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని, జూన్ 16 నుంచి 21వ తేదీ వరకు గుర్తించిన ప్రాంతాల్లో డెమాన్స్ట్రేషన్ ఉంటుందని స్పష్టం చేశారు. సాధారణ పరిపా లనా శాఖ అధికారులు, విద్యా, సచివాలయ, టూరిజం, ఐటీ, క్రీడా, ఆయుష్ తదితర ప్రము ఖ శాఖల కీలక భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. ప్రత్యేక వెబ్ సైట్, యాప్ రూపొం దించి అందుబాటులోకి తీసుకొస్తామని, రిజిస్ట్రే షన్ ప్రక్రియ జరుపుతామని వివరించారు. ప్రాథమిక దశలో అనగా మే 21 నుంచి 27వ తేదీ వరకు జిల్లాస్థాయిలో టీఓటీలను గుర్తించి శిక్షణ అందిస్తామని, 28వ తేదీ నుంచి మండల లెవెల్ లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, జూన్ 04 నుంచి 16వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణలు అందిస్తామని కలెక్టర్ వివరించారు. మే 28 నుంచి జూన్ 03వ తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని, దానిలో భాగంగా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. జూన్ 16న ఫ్యామిలీ యోగా, 17న ప్రత్యేక యోగా, 18, 19వ తేదీల్లో ప్రత్యేక పోటీలు ఉంటాయని వివరించారు. అంతర్జా తీయ యోగా దినోత్సవ వేడుకలను విజయ వంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.

## విశాఖ ఉక్కు కార్మికుల ఆమరణ దీక్షలో,ఏపీ పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు

మద్దతు గా కాంగ్రెస్, పెందుర్తి మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా



గాజువాక :పెన్ పవర్ ,మే 21:విశాఖపట్నంలో ఏపీ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల రెడ్డి ఉక్కు కార్మికుల కోసం చేస్తున్న ఆమరణ దీక్షలో కడప జిల్లా కాంగ్రెస్ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్.మహబూబ్బాషా.పాల్గొన్నారువిశాఖ దీక్ష శిబిరం నుండి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ. విశాఖ ఉక్కు యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని డిమాండ్ల సాధన పై కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలను కూడా చేపట్టకపోవడం కార్మికులసమస్యలనుపరిష్కరించకపోవడంచాలాదురదృష్టకరం .కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణమనిఅన్నారు. స్వర్గీయ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆ మహానేత బిడ్డ మా అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష, స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసమని వారి న్యాయమైన కోరికలు తీర్చాలని దీక్ష చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని ఏపీ పిసిసి రాష్ట్ర,అధ్యక్షురాలు నిరూపించిందన్నారు .కాంగ్రెస్ పార్టీ పక్షాన విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి డిమాండ్ చేస్తూ. తక్షణమే తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా డిమాండ్ చేశారు.

# అద్భుతమైన ప్రయాణాల కోసం మార్కెట్ లోకి కియా

విశాఖ పెన్ పవర్ మే 21:విశాఖపట్నం: బుధవారం నగరంలోని లక్ష్మీ కియా షోరూమ్లో ఇన్చార్జ్ డిటిసి (డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్) %వీటీ%.వి జయ ప్రకాష్ %ఐ% డీన్ (గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్) డాక్టర్ రాజా పి పప్పు, ఎవిటీ జర్నీస్ కోసం కియా కారెన్స్ క్లావిస్ కారును మార్కెట్లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీ కియా సీఈఓ %వీటీ%.సాయినాథ్ డొక్కా మాట్లాడుతూ, ఈ కారు శక్తివంతమైన పెట్రోల్ మరియు డీజిల్ ఇంజన్లు, ఆటో మరియు మాన్యువల్ ట్రాన్స్మిషన్ మరియు 20 లెవెల్ 2 %ఎూజూ% ఫీచర్లు, 6 ఎయిర్బ్యాగ్లు, డ్యూయల్ పనోరమిక్ సన్రూఫ్, 12.3 అంగుళాల టచ్ స్క్రీన్ నావిగేషన్ కాక్పిట్, బోస్ ప్రీమియం 8-స్పీకర్ సౌండ్ సిస్టమ్తో కియా కనెక్ట్ 2.0, కియా రిమోట్ దయాగ్నోస్టిక్తో %ఎూ% సాఫ్ట్వేర్ అప్డేట్లు, %ూ×% డిస్ప్లేతో స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫైయర్ ఈ కారులో డ్యూయల్ కెమెరాతో కూడిన స్మార్ట్ డాష్ కామ్,ఇంటిగ్రేటెడ్ టర్న్ సిగ్నల్స్తో స్టార్ మ్యాప్ %ూజుణ ణ౯%లు, ఐస్ క్యూబ్ %వీ%= ూజుణ% హెడ్ల్యాంప్లు, 4-వే పవర్ డ్రైవర్ సీట్, %=%17 - 43.66 సెం.మీ (17") క్రిస్టల్ కట్ డ్యూయల్ టోన్ అల్లాయ్ వీల్స్ వంటి ఇతర అత్యాధునిక ఫీచర్లు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిటిసి (డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్) %వీటీ%.వి జయ ప్రకాష్ %ఐ% డీన్ (గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్)




డాక్టర్ రాజా పి పప్పు,కియా ఏరియా సేల్స్ మేనేజర్ %వీటీ%. (సత్య), కార్పొరేట్ మేనేజర్ %వీటీ%. వీఐఎఫ్ఫ్మువక్రీ ఋూఐఎఫ్జుఋ +ఖజూ,ఋఋ% లక్ష్మీ కియా సిఇఒ %వీటీ%.సాయినాథ్ డొక్కా ఎస్ఎం %వీటీ%.కె.సత్యనారాయణ ౖాక్రశ్రీ,శ్రీఖజూఖా%,నగర ప్రముఖులు, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవం

- జూన్ 21న ఉత్తమ యోగ సాధకులకు అవార్డులు
- కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్






స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21: జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని "యోగాంధ్ర 2025"లో భాగంగా పాడేరు తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ఇండోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "యోగ పద్ధతుల ద్వారా శరీరం, మనస్సు, ఆత్మల సమన్వయంతో వ్యక్తి సమగ్ర శ్రేయస్సు సాధించవచ్చు. యోగ సాధన వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత మరియు ఆధ్యాత్మిక అభివృద్ధి కలుగుతాయి" అని తెలిపారు. విద్యార్థులలో ఏకాగ్రత పెరగడానికి, ఉద్యోగస్తులు ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా ఉపయుక్తమని చెప్పారు. ఈ మాసోత్సవంలో నెల రోజులపాటు ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలన్న పిలుపుతో పాటు, జూన్ 21న ఉత్తమ యోగ సాధకులకు అవార్డులు ప్రదానం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. యోగ సాధన కోసం ప్రత్యేక యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం అనంతరం కూడా యోగా సాధనను కొనసాగించాలన్నారు. విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా దే ప్రధాన వేడుకల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్. ఎం.జే. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, "యోగా భారతదేశంలో జన్మించి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పరమాన్నత సాధనగా ఎదిగింది" అన్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాల వల్లే ప్రపంచదేశాలు దీన్ని స్వీకరిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా అధికారులు, డీఆర్‌ఓ పద్మలత, డీఎంహెచ్‌ఓ డాక్టర్.జమాల్ బాషా, ఇతర శాఖల అధికారి మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని యోగ సాధనలో భాగస్వాములయ్యారు.

## "ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలు పై ఉక్కుపాదం




క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 21 :ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మోసాలకు పాల్పడుతు న్న ప్రధాన ముద్దాయికి సహకరిస్తున్న వ్యక్తుల ను చాకచక్యంగా పట్టుకున్న విశాఖపట్నం సిటీ పోలీస్ భారత ప్రభుత్వం "ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలపై ఉక్కుపాదం మోపి, వారి కార్యకలాపాలను నిషేధించినప్పటికీ, అక్కడ క్కడ వారి ఉనికి చాటుతున్నారు. తాజాగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఇతర గేమింగ్ బెట్టింగ్ కార్యకలాపాలు వైజాగ్ సిటీలో నిర్వహిస్తూ ఇదివరలో అరెస్టయినా ప్రధాన ముద్దాయి యొక్క స్టేట్మెంట్ ఆధారంగా అతనికి సహకరి స్తున్న ముద్దాయిలను విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్.శంఖబ్రత బాగ్చి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ వారు బెట్టింగ్ కేసులో పరారీలో ఉన్న , విజయనగరం జిల్లా కి చెందిన ఎ-2 ముద్దాయి అయిన గండి ను మధురవాడ నందు సైబర్ క్రైమ్ పోలీస్ వారు అరెస్టు చేసినారు. నిందితుడు వద్దనుండి 2స్మార్ట్ మొబైల్ ఫోన్లు, స్వాధీన పరుచుకున్నా రు. వాటిని పరిశీలించి బెటింగ్ కోసం ఉపయో గిస్తున్నట్లు గుర్తించి ఉన్నారు. తదుపరి ఈ కేసు దర్యాప్తులో భాగంగా విజయనగరం కి చెందిన ముద్దాయి ముద్దాయిలను అరెస్టు చేసే రిమాం డ్కు తరలించడం జరిగింది. హెచ్చరిక: ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్లలో మీకు తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుంది. అందువలన ప్రజలెవరు కూడా బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని మనవి మరియు ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వ హించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా మీరు బెట్టింగ్ లో పాల్గొన్న మీ పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము.
సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా శ్రీ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్






- ఏ స్టేషన్ పరిధి లోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు
- పోలీస్ అధికారులు సిబ్బంది అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడినా తక్షణమే కఠిన చర్యలు

క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 21 :నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారు లతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీ రును పరిశీలించారు.నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు, వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్ డి పి ఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి ఎన్ డి పి ఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపా రు.ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సి.పి పూర్తిగా సమీక్షిం చారు నగరంలో పోలీస్ స్టేషన్లో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండిం గ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలు సుకున్నారు సి.పి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమ స్యాత్మక ప్రాంతాలను సి.పి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసే లా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో ఏటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూ ర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాం తాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికెట్, అవసరం మేరకు డికాయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజా యి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధి లోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు.నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తి స్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గ ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలని తెలిపారు.విజిటర్ మానిటరింగ్ సిస్టమ్ ను పూర్తిగా లా &ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు.సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించా రు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు.ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళా మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహారం చాలన్నారు,పోక్సో కేసుల పైన ఆరా తీశారు.
కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుం డా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ అదాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చిం చి, పోలీసు అధికారులు పలు న్యాయ సం బంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకు న్నారు.వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీ టింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారద ర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధు లలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్ప డినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు.
ఈ సమావేశంలో డి.సి.పి-01(ఎల్&ఓ) అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్., డి.సి.పి-02(ఎల్&ఓ) డి.మేరి ప్రశాంతి, డి.సి.పి(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్,ఐ.పి.ఎస్. డి.సి.పి(క్రైమ్) కే.లతా మా ధురి నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ మహానాడు సభ స్థల ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత

ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పలువురు ఎమ్మెల్యేలు.



పాయకరావుపేట, పెన్ పవర్ మే 22. రేపు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డు లో గల ప్రకృతి లేవేట్ సమీపాన మినీ మహానాడు నిర్వహిస్తున్నారని రాష్ట్ర హెూం మినిస్టర్ వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీందర్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని ఈ మినీ మహానాడు విజయవంతం చేయాలని రాష్ట్ర హెూం మినిస్టర్ వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీలంబరం మృతి బిర్సాముండా సొసైటికి తీరని లోటు

- డీఎల్ ఓ ఏపి కో-ఆర్డినేటర్ వనుగు శేషాద్రి.



ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 21.మండలంలో గల మాకవరం పంచాయితీ, అల్లంగిపడ గ్రామానికి చెందిన బిర్సాముండ కో-ఆపరేటివ్ సొసైటి సభ్యుడు కుయిలంగి నీలంబరం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందటం సొసైటికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ వనుగు శేషాద్రి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. నీలంబరం శ్రీ బిర్సాముండా కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యుడిగా పనిచేస్తూ ఈనెల 20న రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని, ఆంధ్ర – ఒడిస్సా సరిహద్దులో గల ఒనకడిల్లి ఎపి జెన్కో భవిష్యత్ ఆశయ సిద్ధాంతంతో పని చేస్తూ ఆంధ్ర – ఒడిస్సా ఉద్యోగ వివాదంపై పోరాటంలో సభ్యుడిగా ఉంటూ
తమ సొసైటీలో చురుకుగా పని చేస్తూ ఉద్యమాలను ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించేవారని గుర్తు చేశారు. అందరితో ఆప్యాయంగా, సహృదయంతో మాట్లాడే మంచి వ్యక్తిని కోల్పోవడం తమను ఎంతగానో కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చూపిన ప్రేమ, సేవా, ఉద్యమం మరపురాని జ్ఞాపకాలు తమ హృదయాలలో ఎప్పటికీ నిలిచే ఉంటాయని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## 50,51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన





విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21 : విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని 50, 51 వార్డుల లో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజ కవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ఆయా వార్డుల కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసా దు, రెయ్యి వెంకటరమణ తో కలిసి శంకుస్థాపన చేశారు. నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 50వ వార్డు పరిధిలోని మురళి నగర్ వాకర్స్ పార్క్ అభివృద్ధి పనులకు, మాధవధార సాయిరాం నగర్ కొండం ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 58.90 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 51 వ వార్డు భీమ్ నగర్ లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 16.20 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లా డుతూ ఉత్తర నియోజకవర్గం పనిచేస్తుందని ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్య క్రమాలు నిరంతరం చేపడతామని, ఉత్తర నియోజకవర్గం లోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు భరణి, సహా యక ఇంజనీర్లు సతీష్, రత్నాకర్, పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వై నాట్ పులివెందుల...



**కడప, మే 21, పెన్ పవర్:** ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ..ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగుపెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట. దీంతో కడప జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెందుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది. కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందులలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయిందివైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్న కూటమి పులివెందులపై స్పెషల్ ఫోకస్ పెంచిందట. జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్%ౌ%టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు.ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలుపెట్టి పులివెందులపై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపించుకొని ఉపుమీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మారగా..మరికొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.మహానాడు వేదికగా పులివెందులలో వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితులైన వారంతా ఇప్పుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరబోతున్నారట. నలుగురు కౌన్సిలర్లు, ముగ్గురు ఎంపిటిసిలు, ఇద్దరు సర్పంచ్ లతో పాటు మరో ముఖ్య నేత సైకిలెక్కుతున్నట్టు పులివెందులలో సౌండ్ విన్పిస్తోంది. ఐతే వైసీపీ నేతలు చేజారిపోకుండా జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా..నేతలు మాత్రం పార్టీ మారేందుకే సిద్ధమయ్యారన్న చర్చ నడుస్తోంది.మహానాడు వేదికగా%ౌ%పులివెందులలో వైసీపీని ఖాళీ చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు చక్రం తిప్పబోతున్నారన్న వార్త ఆపార్టీలో ఫుల్ జోష్ ను నింపుతోందట. ఇదే నిజమైతే పులివెందులలో కూడా వైసీపీకి ఎదురీత తప్పదా అన్న వార్తలు విన్పిస్తున్నాయి. అయితే చంద్రబాబు వేసే రాజకీయ వ్యూహాలను జగన్ ఎలా ఎదుర్కోబోతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారుతోంది. బాబు వేసే పొలిపటికల్ స్కెచ్ లకు ధీటుగా ఎలా అడుగులు ముందుకు వేయబోతున్నారనేది చూడాలి

# అందుబాటులోకి పురమిత్ర సేవలు
# గంటల్లో సమస్యలు పరిష్కారం

**విజయవాడ, మే 21 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న రెండు పౌర ఫిర్యాదుల పరిష్కార వేదికల మధ్య పోటీతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. ప్రధానంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పౌర సేవల కోసం మునిసిపల్ శాఖ కొద్ది నెలల క్రితం తెచ్చిన పురమిత్ర యాప్ గంటల్లో సమస్యలు పరిష్కరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పౌర ఫిర్యాదుల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొద్ది నెలల క్రితం అందుబాటులోకి తెచ్చిన పురమిత్ర యాప్ ప్రజలకు నాణ్యమైన పౌర సేవల్ని అందించడంలో తోడ్పడుతోంది.పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఎవరికైనా కనీస అవసరాలు.. పట్టణ ప్రాంతాల్లో పన్నులు వసూలు చేసేందుకు ఉండే ఉత్సాహం పౌర సేవల విషయంలో ఉండదు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన పౌర సేవల కోసం మొబలై అప్లికేషన్‌ను పురపాలక శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.పుర మిత్ర యాప్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుంటే చాలు ఫిర్యాదిదారుడు ఎక్కడి నుంచైనా ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు. శానిటేషన్, పబ్లిక్ హెల్త్, తాగునీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, పట్టణ పేదరిక నిర్మూలన, మునిసిపాలిటీల్లో పరిపాలనా వ్యవహారాలు, ఇంజనీరింగ్, స్ట్రీట్ లైటింగ్, రెవిన్యూ వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి.పట్టణ ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. ఏ చిన్న అవసరం వచ్చినా మునిసిపల్ కార్యాలయాలను, సచివాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించేలా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫిర్యాదును 12 నుంచి 24 గంటల వ్యవధిలోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు.ప్రస్తుతం పురమిత్ర యాప్‌లో శానిటేషన్ అండ్ పబ్లిక్ హెల్త్ విభాగంలో 53రకాల సేవలు, తాగునీటి సరఫరాపై నాలుగు రకాల సేవలు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 13 రకాల సేవలు, పట్టణ పేదరిక నిర్మూలనలో 12 రకాల సేవలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత సేవల్లో 6 రకాలు, ఇంజనీరింగ్ విభాగంలో 16 రకాల సేవలు, స్ట్రీట్ లైట్స్ సమస్యలు 3 రకాలు, రెవిన్యూ సంబంధిత సేవల్లో 12 రకాల సేవల్ని అందుబాటులోకి తెచ్చారు. అన్ని విభాగాల్లో కలిపి 100కు పైగా పౌర సేవల్ని తక్షణమే అందించేలా ఏర్పాటు చేశారు.పురపాలికల్లో ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణం స్పందించేలా ఇప్పటికే అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఫిర్యాదులు అందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు, నేరుగా ఫోటోలను అప్‌లోడ్ చేసేందుకు యాప్‌లోనే ఫోటోలు తీసేందుకు అవకాశం కల్పించారు. ఫిర్యాదులను టెక్స్ట్, వాయిస్ మెసేజీల రూపంలో పంపొచ్చు. సమస్య తీవ్రతను బట్టి తక్షణం స్పందించేలా అధికార యంత్రాంగానికి అవగాహన కల్పించారు."పుర మిత్ర" యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తర్వాత దానిని మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. యాప్‌ను అన్ని వర్గాల ప్రజలు వినియోగించేలా సులువుగా అర్థమయ్యేలా డిజైన్ చేశారు.ఏపీలో పౌర సేవలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ అందుబాటులో ఉంది. పీజీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల్ని సమన్వయం చేస్తుంది. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడానికి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.పీజీఆర్ఎస్‌తో పోలిస్తే పురమిత్ర అప్లికేషన్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతోంది. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి ఫిర్యాదులను కార్పొరేషన్ల పరిధిలో గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తోంది.గతంలో ప్రజా సమస్యలపై గ్రామ, వార్డుసచివాలయాలకు అనుబంధంగా పనిచేసిన వాలంటీర్ల దృష్టికి తీసుకు వెళితే వారి ద్వారా సచివాలయ సిబ్బంది మునిసిపల్ సేవల్ని అందించే వారు. ప్రస్తుతం ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సమస్యను నమోదు చేస్తే వాటిని పరిష్కరించేలా మొబైల్ యాప్ పని చేస్తోందిపురపాలక శాఖ పురమిత్ర యాప్ ద్వారా అందిస్తున్న సేవలు ఇతర ప్రభుత్వ శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రెవిన్యూ, సివిల్ సప్లైస్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో మెటా భాగస్వామ్యంతో వాట్సాప్‌లోనే పౌర సేవలు అందుతున్నాయి. ఫిర్యాదుల పరిష్కారానికి పీజీఆర్ఎస్‌ను వినియోగిస్తున్నారు.

# రేషన్... పరేషాన్..

**ఒంగోలు, మే 21 పెన్ పవర్:** ఏపీలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు మరో 10 రోజుల్లో ముగియనుంది. దరఖాస్తుదారులకు మ్యారేజ్ సర్టిఫికేట్ సమస్య వెంటాడుతోంది. కార్డుల్లో సభ్యుల జోడింపు లేదా తొలగింపు, మార్పుచేర్పులకు వివాహ ధ్రువపత్రాలు అప్లోడ్ అడుగుతోందని సిబ్బంది అంటున్నారుఆంధ్రప్రదేశ్ లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం కల్పించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తుల్లో కొత్త చిక్కులు వస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తుల్లో 80 శాతం బియ్యం కార్డుల్లో పేర్ల తొలగిపు లేదా జోడింపు వంటి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.రైస్ కార్డుల్లో పేర్ల తొలగింపు లేదా జోడింపునకు పత్రాల చిక్కొచ్చిపడింది. స్వయంగా మంత్రి, ఉన్నతాధికారులు మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరంలేదని చెబుతున్నా.. దరఖాస్తు సమయంలో మాత్రం అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. మరణించిన వారి పేర్లు మినహా ఇతరుల పేర్లు రైస్ కార్డుల నుంచి తొలగించే అవకాశం లేదని సిబ్బంది అంటున్నారు.ఈ నెల 7న ప్రారంభమైన ప్రక్రియలో ఇప్పటి వరకూ 3,48,399 దరఖాస్తులు అందాయి. వీటిలో 75 శాతం అప్లికేషన్లు కుటుంబ సభ్యులను కార్డుల్లో చేర్చుకునే ప్రక్రియలో వచ్చినవే. దీనికీ ఈకేవైసీ, సర్వర్ సమస్యలు వెంటాడుతున్నాయి.గ్రామాల్లో చాలా మందికి పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఉండవు. కొత్తగా పెళ్లైన వారు రైస్ కార్డులో కుటుంబసభ్యుడి పేరు చేర్చుకునేందుకు మ్యారేజ్ సర్టిఫికేట్ కావాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీంతో వీరంతా ఇప్పుడు కొత్తగా పెళ్లికార్డులు ప్రింట్ చేయించుకుంటున్నారు.సాధారణంగా పెళ్లైన 60 రోజుల్లోగా గ్రామ, వార్డు సచివాలయంలో పెళ్లి సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ గడువు దాటిపోతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ తిరగాలి. ఇప్పుడు పెళ్లి సర్టిఫికేట్ లింక్ పెట్టడంతో...సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పరుగులు పెడుతున్నారు. సర్టిఫికేట్ వచ్చేలాగా దరఖాస్తు గడువు ముగుస్తుందనే ఆందోళన దరఖాస్తుదారుల్లో మొదలైంది.వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ నంబరు, ఫొటో ఇస్తే దరఖాస్తు అప్లోడ్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే మ్యారేజీ సర్టిఫికేట్ అప్లోడ్ చేస్తేనే ప్రాసెస్ ముందుకు వెళ్తుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయకపోవడంతో ఈ సమస్య వస్తుందని చెబుతున్నారు.హౌస్ హోల్డ్ డేటా ఎనేబుల్ చేయకపోవడంతో సమస్యలు వస్తున్నాయని సచివాలయ సిబ్బంది అంటున్నారు. ఒకే తెల్ల రేషన్ కార్డుపై...రెండు రైస్ కార్డులు ఉంటున్నాయి. కుటుంబ సభ్యులుంతా ఒకే మ్యాపింగ్ కింద ఉంటున్నారు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.హౌస్ హోల్డ్ డేటా విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని కోరుతున్నా...అధికారులు పట్టించుకోవడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు.బియ్యం కార్డుల దరఖాస్తుదారులను సర్వర్ ముప్పుతిప్పలు పెడుతోంది. ఉదయం వచ్చిన వారిని సాయంత్రం వరకూ సచివాలయాల్లో కూర్చోబెడుతోంది. సర్వర్లు సరిగ్గా పనిచేయడంలేదని, పనిచేసిన కాసేపు ఏదో సమస్యలు వస్తున్నాయంటున్నారు.మొబైల్ ద్వారా ఈకేవైసీ చేయాలన్నా, సర్వర్ సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. మరో 10 రోజుల్లో రేషన్ కార్డుల దరఖాస్తులు ముగుస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## బెంగళూరుకు వందే భారత్ ట్రైన్...

**తిరుపతి, మే 21 పెన్ పవర్:** విజయవాడ - బెంగుళూరు మధ్య త్వరలో వందే భారత్ రైలు పరుగులు తీయనుంది. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ ప్రారంభించడంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.విజయవాడ బెంగుళూరు మధ్య వందే భారత్ సర్వీస్ త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.విజయ వాడ-బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ పట్టాలెక్కనుంది. విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం ?యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. దీంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ఈ మార్గంలో కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడుపుతారు.వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.ఇకపై బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ-బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది.తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగ ళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58,కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది.ప్రస్తుతం విజయవాడ మీదుగా మచిలీపట్నం-యశ్వంతపూర్ రైలు మాత్రమే ప్రయాణికులకు అందుబాటులో ఉంది. వందే భారత్ అందుబాటులోకి వస్తే బెంగుళూరులో ఉద్యోగాలు చేసే ఐటీ ఉద్యోగులతో పాటు తిరుపతికి అదనపు కనెక్టివిటీ ఏర్పడుతుంది.

## మత్తెక్కిస్తారు...
## మైమరిపిస్తారు.. దోచేస్తారు..

**విజయవాడ, మే 21 పెన్ పవర్:** అమ్మాయిలతో మాట్లాడాలంటే భయమా? వెంటనే మీ పిరికితనాన్ని పక్కనపెట్టేయండి.. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని.. మీకు నచ్చిన అమ్మాయిలతో చాటింగ్ చేసేయండి.. అంటూ.. మత్తుగా అందమైన అమ్మాయిలు మాటలు చెబుతారు. ఆ మాయమాటల వలలో పడి ఎందో విద్యార్థులు, ఉద్యోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు.మత్తెప్రేమగా మాటలు కలపుతారు. నెమ్మదిగా డేటింగ్‌కి పిలుస్తారు. చివరికి చీటింగ్ చేస్తారు. మోసాలే లక్ష్యంగా యాప్‌లోని మహిళలు, నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల నిలువుదోపిడీకి గురైౖ యువకులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, చదువుకునే విద్యార్థులే వీరి బార్గెట్.ఖాళీగా ఉన్నాం కదా... బోర్ కొడుతుందనో.. సరదాగా చాటింగ్‌కు దిగారా? ఇక అంతే సంగతులు. ఒక్కసారి వారి మాయలో పడితే.. రకరకాలుగా టార్చర్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఓ ఇంజనీర్‌కు డేటింగ్ యాప్‌లో ఓ మహిళ పరిచమైంది. తనది హైదరాబాద్ అని పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరు వీడియో కాల్ వరకు వచ్చారు. అన్నింటినీ ఆమె తన ఫోన్లో రికార్డు చేసింది. ఇక బెదిరింపులకు దిగింది. బంధువులు, స్నేహితులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో ఆ వీడియోలు పెడతానని బెదిరించి.. అతని నుంచి ఏకంగా రూ.28 లక్షలు వసూలు చేసింది.ప్రస్తుతం అనేక రకాల చాటింగ్, డేటింగ్ యాప్‌లు మార్కెట్లో ఉన్నాయి. మెసేజ్‌లకు నగదు చెల్లిస్తే.. కొంత సమయం వరకు అమ్మాయిలు చాటింగ్ చేస్తారు. సమయం అయిపోయన తర్వాత అందులో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనాల్సి ఉంటుంది. అలా కాయిన్స్ కొంటే.. మెసేజ్ చాటింగ్, వీడియో చాటింగ్ ఇలా వివిధ రకాలుగా ఆప్షన్స్ వస్తాయి. ఇక్కడి నుంచి డబ్బులు కాజేయడం ప్రారంభమవుతుంది. యాప్ నిర్వాహకులు అమ్మాయిలను నియమించుకొని.. జీతం తోపాటు వారికి కస్టమర్ నుంచి వచ్చిన డబ్బులో కమిషన్ కూడా ఇస్తున్నారు. ఇలా పెద్దఎత్తున చాటింగ్, డేటింగ్ పేరుతో మాఫియా నడుపుతున్నారు.యాప్‌లో వీడియో కాల్ చేయాలని యువతులు, మహిళలు రెచ్చగొడతారు. వారు చెప్పినట్లు చేసిన అనేక మంది ఉద్యోగులు, విద్యార్థులు జీవితం నాశనం చేసుకున్నారు. గతేడాది కృష్ణా జిల్లాకు చెందిన ఓ ఎంపీడీవో.. ఇలానే ఓ వీడియో చాట్ చేశారు. దాన్ని రికార్డు చేసుకున్న ఆ మహిళ.. ఎంపీడీవోను బెదిరించింది. రూ.20 లక్షల వరకు వసూలు చేసింది. అయినా వదిలిపెట్టలేదు. వీడియోలు ఉన్నతాధికారులకు పంపుతానని బెదిరింపులకు పాల్పడగా.. చివరికి ఆ ఎంపీడీవో ఆత్మహత్య చేసుకున్నారు.పని ఒత్తిడిలో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వర్క్ ఫ్రం హోం చేసేవారు, విద్యార్థులు.. 22 నుంచి 35 ఏళ్ల వయసున్నవారే వీరి లక్ష్యం. ఒంటరిగా ఫీలవుతున్నారా? లైఫ్‌లో ఎంజాయ్‌మెంట్ కోరుకుంటున్నారా.. అంటూ తమవైపు లాగుతారు. హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి.. ఓ డేటింగ్ యాప్‌లో ఓ యువతి పరిచయం అయింది. తాను వైద్యురాలినని, విదేశాల్లో ఉంటున్నానని మాట కలిపింది. ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే.. బాగా రిటర్న్ వస్తాయని నమ్మబలికింది. అలా అతని నుంచి తనకు తెలిసిన ఖాతాకు రూ.45 లక్షలు ట్రాన్స్‌ఫర్ యించుకుంది. ఆ తర్వాత ముఖం చాటేసింది. మోసపోయానని గుర్తించిన ఆ టెక్కీ.. పోలీసులను ఆశ్రయించారు.విజయవాడకు చెందిన శేఖర్ అనే స్టూడెంట్‌కు.. యాప్‌లో ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పబ్ వరకు వెళ్లింది. ఒకరోజు పబ్‌కు తీసుకెళ్లి.. అన్నీ ఖరీదైన వాటిని ఆర్డర్ చేసింది సదరు యువతి. రూ.20. నుంచి రూ.30 వేల వరకు శేఖర్‌తో ఖర్చుచేయించింది. అయితే.. అప్పటికే ఆ పబ్ నిర్వాహకులతో ఒప్పందం చేసుకున్న యువతి.. కమీషన్ తీసుకుందని.. శేఖర్‌కు తెలిసింది. దీంతో అతను పోలీసులను ఆశ్రయించాడు. ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో
## ముగ్గురు యువకులు మృతి

**హయత్ నగర్: పెన్ పవర్:** హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుంట్లూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న డీసీఎం కారు వేగంగా ఢీకొట్టింది. ఘటనలో ముగ్గురు అక్కడికకక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా వుండడంతో హాస్పిటల్ కు తరలించారు. కారు లో ఇరుకుపోయిన పోలీసులు మృతదేహాలను గడ్డపార సహాయంతో బయటికి తీసారు. మృతులు అదే గ్రామానికి చెందిన యువకులు కావడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి

## ఉమ్మడి కరీంనగర్ వ్యాప్తంగా అకాల వర్షాలు
## రహదారులు జలమయం..ధాన్యం నీటిపాలు

**కరీంనగర్: పెన్ పవర్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షం అన్నదాతను ఆందోళన చేస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఉరుములు మెరుపులతో బుధవారం తెల్లవారుజామున జోరువాన పడింది. మెట్ పల్లి లో రహదారులు జలమయమయ్యాయి... పవర్ సప్లై కి అంతరాయం ఏర్పడింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నీళ్లు నిలిచి ధాన్యం తడిసింది. మెట్పల్లి మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసిపోవడంతో పాటు కొంత కొట్టుకుపోయింది. తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం తడిసిపోవడంతో రైతులు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం చుట్టూ నీళ్లు నిలవడంతో వర్షపు నీటిని తొలగిస్తూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో తూకం కాక, తూకం వేసిన ధాన్యం తరలింపులో జాప్యం చేయడంతో అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం నిజామాబాదులో 4.38, గంభీరావుపేట మండలం గజసింగవరం లో 3.95, కోనరావుపేట మండలం మర్దన్నపేటలో 3.68, వీర్నపల్లి మండలం కేంద్రంలో 3.6 సెంటీమీటర్లు వర్షం నమోదు అయింది.

## సెంచరీ తర్వాత 500 కంటే ఎక్కువ మిస్డ్ కాల్స్ వచ్చాయి.. నాకు ఎవరూ అవసరం లేదు: సూర్యవంశీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. 14 ఏళ్ళ వయసులోనే ఈ మెగా టోర్నీలో ఆడిన అతి పిన్న వయస్కుడిగా రికార్డ్ సృష్టించాడు. లక్నో సూపర్ జయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో అరంగేట్రం చేసిన వైభవ్ ఐపీఎల్ లో తాను ఎదుర్కొన్న తొలి బంతికే సిక్స్ కొట్టి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ తో జరిగిన రెండో మ్యాచ్ లో భువనేశ్వర్ బౌలింగ్ లో రెండు సిక్సర్లు కొట్టి ఫ్యూచర్ స్టార్ అంటూ కితాబులందుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ పై 35 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని ఐపీఎల్ లో సంచలనంగా మారాడు. సూర్యవంశీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లతో పాటు ఏకంగా 11 సిక్సర్లున్నాయి. తన సెంచరీ గాలివాటం కాదని నిరూపిస్తూ చెన్నై సూపర్ కింగ్స్ పై మంగళవారం (మే 20) 27 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి సత్తా చాటాడు. ఓవరాల్ గా ఈ ఐప్లె లో వైభవ్ ఇప్పటివరకు 7 మ్యాచ్ ల్లో 200 పైగా స్ట్రైక్ రేట్ తో 252 పరుగులు చేసి రాజస్థాన్ జట్టుకు ఆశాకిరణంలా మారాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ ముగిసిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ ద్రవిడ్.. సూర్యవంశీతో నువ్వు సెంచరీ చేసిన తర్వాత నీళ్లు ఎన్ని ఫోన్ కాల్స్ వచ్చాయి అని అడిగాడు. దానికి వైభవ్ చెప్పిన సమాధానం సోషల్ మీడియాలో ఆకట్టుకుంటుంది. వైభవ్ సూర్యవంశీ మాట్లాడుతూ.. " సెంచరీ తర్వాత చాలామంది నా దగ్గరకు వచ్చే ప్రయత్నం చేశారు. కానీ సక్సెస్ తర్వాత చుట్టూ జనం ఉండడం నాకు నచ్చలేదు. నాకు 500 కంటే ఎక్కువ మిస్డ్ కాల్స్ వచ్చాయి, కానీ నేను ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాను, నా ఫ్యామిలీ, నాకున్న కొంతమంది ఫ్రెండ్స్ నాకు చాలు". అని వైభవ్ బదులిచ్చాడు. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా ముగిసిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో 13 ఏళ్లు కుర్రాడు వైభవ్ సూర్యవంశీ జాక్ పాట్ కొట్టాడు. రూ.30 లక్షల బేస్ ప్రైజ్?తో వేలంలోకి వచ్చిన ఈ యువ క్రికెటర్?ను రాజస్థాన్ రాయల్స్ కోటీ పది లక్షలకు దక్కించుకుంది.

## ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్.. సౌతాఫ్రికా కొత్త జెర్సీ ఆవిష్కరణ




**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జూన్ 11 నుంచి 15 మధ్య జరగనుంది. ప్రతిష్టాత్మక లార్డ్స్ వేదికగా జరగనున్న ఈ మెగా ఫైనల్ కు ఇప్పటికే ఇరు జట్లు తమ స్క్వాడ్ ప్రకటించారు. ఫైనల్ కు మరో 20 రోజుల సమయం ఉన్న నేపథ్యంలో సౌతాఫ్రికా బుధవారం (మే 21) తమ ఫైనల్ కు ఆడబోయే తమ జెర్సీని రివీల్ చేశారు. ఈ జెర్సీలో కుడివైపు ఐసీసీ WTC ఫైనల్ 2025 అని రాసి ఉంది. ఎడమ వైపు ప్రోటీస్ లోగో ఉంది. మధ్యలో తమ దేశం పేరు సౌతాఫ్రికా అని రాయబడి ఉంది. జెర్సీ ఎడమ వైపు భుజానికి బీర్ బ్రాండ్ లోగో 'కాజిల్ లాగర్' ఉంటుంది. ఈ మెగా ఫైనల్ కు 15 మంది ఆటగాళ్ల సౌతాఫ్రికా స్క్వాడ్ ను మంగళవారం (మే 13) ప్రకటించారు. కగిసో రబాడ, మార్కో జాన్సెన్, డేన్ పాటర్సన్, వియాన్ ముల్డర్, కార్బిన్ బాష్ వంటి పేసర్లతో ఫాస్ట్ బౌలింగ్ లైనప్ పటిష్టంగా కనిపిస్తుంది. వీరికి తోడు లుంగి ఎన్గిడి స్క్వాడ్ లో చోటు దక్కించుకున్నాడు. బ్యాటింగ్ లో కెప్టెన్ బావుమాతో పాటు.. ఐడెన్ మార్క్రామ్, టోనీ డి జోర్జీ, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. వికెట్ కీపర్ గా కైల్ వెర్రెయిన్ కొనసాగనున్నాడు. కేశవ్ మహారాజ్, సేనురాన్ ముత్తుస్వామి రూపంలో జట్టులో ఇద్దరు స్పిన్నర్లు ఉన్నారు. ఆస్ట్రేలియా టెస్ట్ స్క్వాడ్ ప్రకటించిన కాసేపటికి సౌతాఫ్రికా తమ జట్టును ప్రకటించడం విశేషం. జూన్ 11 నుంచి 15 మధ్య ఫైనల్ జరగనుంది. జూన్ 16ని రిజర్వ్ డేగా కేటాయించారు. వరుసగా మూడోసారి ఈ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఇంగ్లాండ్ లోనే జరగబోతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతున్న ఆస్ట్రేలియా 2023 ఓవల్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 229 పరుగుల భారీ తేడాతో భారత్ ను ఓడించింది. ఆస్ట్రేలియా వరుసగా రెండో సారి టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కు అర్హత సాధించగా.. సౌతాఫ్రికాకు ఇదే తొలిసారి. జూన్ 3 న ససెక్స్ తో సౌతాఫ్రికా వార్మప్ మ్యాచ్ ఆడనున్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా ప్లేయర్స్ ఐపీఎల్‌లో ఆడుతూ బిజీగా ఉన్నారు. గ్రూప్ దశ ముగిసిన తర్వాత చాలా మంది సఫారీ క్రికెటర్లు ఇంగ్లాండ్‌కు వెళతారు. ఒకవేళ తమ జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధిస్తే మే 25న టోర్నమెంట్ ముగిసిన తర్వాత మిగిలిన వారు సౌతాఫ్రికా జట్టులో చేరతారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2023-25 లో భాగాంగా ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లు అధికారికంగా డబ్ల్యూటీసీ ఫైనల్ కు చేరుకున్నాయి.

**టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025 ఫైనల్‌కు దక్షిణాఫ్రికా జట్టు**

టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, ఐడెన్ మార్క్‌రామ్, వియాన్ ముల్డర్, మార్కో జాన్సెన్, కగిసో రబడ, కేశవ్ మహరాజ్, లుంగి ఎన్గిడి, కార్బిన్ బాష్, కైల్ వెర్రెయిన్ (వికెట్ కీపర్), డేవిడ్ బెడింగ్‌హామ్, ట్రిస్టన్ స్టబ్స్, ర్యాన్ రికెల్టన్, సెనూర్న్ రికెల్టన్

## యువ ఆటగాళ్లకు కీలక సూచనలు చేసిన ధోనీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో రాజస్థాన్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ యువ క్రికెటర్లతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారికి పలు విలువైన సలహాలు, సూచనలు అందజేశారు. యువ ఆటగాళ్లను ఉద్దేశించి ధోనీ మాట్లాడుతూ, "మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు. సీనియర్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది నుంచి నేర్చుకోండి. యువ ఆటగాళ్లు 200 ప్లస్ స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేయాలనుకున్నప్పుడు, బ్యాటింగ్‌లో నిలకడ కొనసాగించడం కష్టమే. అయినా మ్యాచ్‌లో ఏ దశలో అయినా సిక్స్‌లు కొట్టగల సామర్థ్యం వారి సొంతం" అని అన్నారు. అంచనాల భారాన్ని మోయకుండా సహజసిద్ధమైన ఆటతీరును ప్రదర్శించాలని యువకులకు సూచించారు. ఇదే క్రమంలో తమ జట్టు ప్రదర్శనపైనా ధోనీ స్పందించారు. "మేం ప్రత్యర్థి జట్టు ముందు మంచి లక్ష్యమే ఉంచాం. కానీ మ్యాచ్ ఆరంభంలో త్వరత్వరగా వికెట్లు కోల్పోవడంతో లోయర్, మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడింది. బ్రెవిస్ చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రన్‌రేట్ చక్కగా ఉంది. కానీ మేం మొదట్లోనే వికెట్లు కోల్పోవడంతో దాన్ని కొనసాగించలేకపోయాం" అని ధోనీ వివరించారు. అలాగే, పేసర్ కాంబోజ్ బౌలింగ్‌ను ప్రశంసిస్తూ, "కాంబోజ్ చక్కగా బౌలింగ్ చేశాడు. మనం ఊహించిన దానికంటే అతడి బంతులు మనల్ని వేగంగా తాకుతాయి. పవర్‌ప్లేలో మూడు ఓవర్లు బౌలింగ్ చేయడమంటే అంత తేలిక కాదు. కానీ కాంబోజ్ బాగా బౌలింగ్ చేశాడు" అని ధోనీ కొనియాడారు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. అనంతరం, రాజస్థాన్ రాయల్స్ 17.1 ఓవర్లలోనే కేవలం 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.



యాషిక ఆనంద్ అద్భుతమైన ఎరుపు రంగు దుస్తులలో మెస్మరైజ్ చేసింది!

## మినిమం 500 కోట్ల క్లబ్ ఛాన్సుందా?



2025 ప్రథమార్థం నెలరోజుల్లో ముగుస్తుంది. జూలై నుంచి ద్వితీయార్థం ప్రారంభం సినీపరిశ్రమకు ఎలా ఉండబోతోంది? అంటే భారతీయ సినీపరిశ్రమలో పలు క్రేజీ చిత్రాలు విడుదలకు రానున్నాయి. వీటిలో హృతిక్-తారక్ నటించిన వార్ 2 ఆగస్టులో విడుదల కానుండగా, అదే సీజన్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ - లోకేష్ కనగరాజ్ ల డెడ్లీ కాంబినేషన్ కూలీతో బరిలో దిగుతోంది. ఇది బాషా రేంజులో మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ అని చెబుతున్నారు. ఇందులో కూలీగా నటిస్తున్న రజనీ నేపథ్యం ఉత్కంఠ పెంచుతుందని కూడా గుసగుస వినిపిస్తోంది. వార్ 2- ఆగస్టులో వస్తుండగా, ఈ చిత్రానికి పోటీగా %-%కూలీ%-% రావడం బాక్సాఫీస్ వద్ద సంఖ్యలను తగ్గిస్తుంది. ఈ రెండు భారీ సినిమాల నడుమ క్లాష్ ఏర్పడుతుందని అంచనా. అయితే ఈ రెండు సినిమాలు స్టార్ పవర్ దృష్ట్యా దర్శకుడు, బ్యానర్ దృష్ట్యా 500 కోట్ల క్లబ్ లో మినిమం అడుగుపెడతాయని అంచనా వేస్తున్నారు. బ్లాక్ బస్టర్ టాక్ వినిపిస్తే 500-1000 కోట్ల మధ్య వసూళ్లు దక్కే వీలుంటుందని భావిస్తున్నారు. అయితే ప్రజలకు థియేటర్లకు రావడానికి అవసరమైన అన్ని పరిస్థితులు అనుకూలిస్తేనే ఇది పాజిబుల్.తదుపరి ప్రభాస్ - ది రాజా సాబ్- విడుదలకు వస్తుంది. మారుతి ఈ సినిమాని పూర్తి చేసేందుకు చాలా ఎక్కువ సమయం తీసుకున్నాడు. దానికి తగ్గట్టే విజువల్స్ పరంగా స్టన్ చేస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే కన్నడ నటుడు రిషబ్ శెట్టి %-%కాంతార ప్రీక్వెల్%-%ని అక్టబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. బాలయ్య బాబు అఖండ 2 కూడా సూపర్ ఫోర్స్ తో దూసుకొస్తోంది. బాలయ్య బాబు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో వేచి చూడాలి.



గలాజలా ఈవెంట్ కోసం మాళ్వీ మల్హోత్రా సొగసైన క్రీమ్ డ్రెస్‌లో మెరిసింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com